www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, 02.05.2024
హైదరాబాద్
సంపుటి: 2, సంచిక: 200

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

## ప్రధాని రాష్ట్ర పర్యటన ఖరారు

- ఈనెల 8న వేములవాడ, వరంగల్ లో సభలు
- 10న మహబూబ్ నగర్, హైదరాబాద్ కు
- 3, 4 తేదీల్లో పర్యటన వాయిదా
- ఎన్నికలకు రెండ్రోజుల ముందు రాక
- పోలింగ్ పై ప్రభావం చూపేలా బీజేపీ ప్లాన్

**విశాల భారతి,స్టేట్ బ్యూరో :**



ప్రధాని మోడీ ఈనెల 8, 10 తేదీల్లో తెలంగాణ పర్యటనకు వస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆ రెండ్రోజులు ప్రచారాన్ని హోరెత్తించనున్నారు. ఈనెల 8న వేములవాడ, వరంగల్ లో ప్రధాని మోడీ ప్రచారం చేయనున్నారు. కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్, వరంగల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్ తరుపున ఆయన ప్రచారంలో పాల్గొననున్నారు. అలాగే 10న మహబూబ్ నగర్, హైదరాబాద్ లోక్ సభ సెగ్మెంట్లలో డీకే అరుణ, మాధవీలత తరుపున ప్రచారం చేయనున్నారు. హైదరాబాద్ లో ప్రధాని మోడీ రోడ్ షో నిర్వహించే అవకాశముందని తెలుస్తోంది. ఈనెల 13న ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కు రెండ్రోజులు ముందు ప్రధాని మోడీ టూర్ కొనసాగనుండటంతో బీజేపీ ప్లస్ అయ్యే అవకాశాలున్నాయని నాయకులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా తొలుత ఈనెల 3, 4 తేదీల్లో ప్రధాని మోడీ టూర్ కొనసాగాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది.

## ఫేక్ వీడియో సృష్టిలో రేవంత్ మొదటి ముద్దాయి

- దోషులను బోనులో నిలబెడతాం
- ఎవరి ప్రమేయం ఉన్నా జైలు ఊచలు లెక్కపెట్టక తప్పదు
- టెలిఫోన్ ట్యాపింగ్, వీడియో ఎడిటింగ్ రెండూ నేరాలే
- నాలుగు నెలల్లో రేవంత్ ప్రతిష్ట దిగజారింది
- గాడిదలు గుడ్లు పెట్టవు
- ఎలా పుట్టిస్తారో రేవంత్ కే తెలుసు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

వివరాలు 2లో

# ఢిల్లీ సుల్తానులకు భయపడతానా?

- మోడీ, షా నన్ను బెదిరించే ప్రయత్నాలు మానుకోవాలి
- రిజర్వేషన్లు బీజేపీ కచ్చితంగా ఎత్తేస్తుంది
- 2000 సంవత్సరంలోనూ ఓ గెజిట్ ఇచ్చారు
- రిజర్వేషన్ల ఎత్తివేతపై ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త ఎన్నో వ్యాసాలు రాశారు
- ఎస్సీలకు సమానత్వం ఇవ్వడం ఆర్ఎస్ఎస్ కు ఇష్టం ఉండదు
- ఎన్నికల్లో గెలిచేందుకు ఈడీ, సీబీఐని వాడుకుంటున్నారు
- సీఎం రేవంత్ రెడ్డి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీజేపీ కుట్రను తిప్పి కొట్టేందుకు కచ్చితంగా పోరాడుతానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తాము రిజర్వేషన్లు పెంచాలని భావిస్తుంటే.. బీజేపీ రిజర్వేషన్లు తొలగించాలని చూస్తోందని ధ్వజమెత్తారు. 'రాజ్యాంగంపై సమీక్షించాలని 2000 సంవత్సరంలో వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్నప్పుడు ఓ గెజిట్ ఇచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ ప్రసంగం ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలి. రాష్ట్రపతి ప్రసంగం సారాంశంలో రిజర్వేషన్ల రద్దు గురించి ఉంది. దీనిపై ఆధారాలతో సహా నేను వాదిస్తున్నా. మూడింట రెండొంతులు మెజారిటీ వస్తే రిజర్వేషన్లు రద్దు చేయాలనుకుంటున్నారు. నా వాదనలపై సరైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత మోదీ, అమిత్ షాకు ఉంది. బీజేపీ ఎన్నికల్లో గెలవడానికి ఈడీ, సీబీఐ, ఢిల్లీ పోలీసులను వాడుకుంటోంది. కుల ఆధారిత రిజర్వేషన్లు సరికాదని 2015లో ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త ఎన్‌జీ వైద్య పత్రికల్లో వ్యాసాలు రాశారు. ఆయన రాసినట్టే 2025 నాటికి రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. రాజ్యాంగ మౌలిక సూత్రాలను సవరించాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ కావాలి. రిజర్వేషన్ల రద్దు కోసమే బీజేపీ 400 సీట్లు కావాలని చూస్తోంది. దేశాన్ని హిందూదేశంగా ప్రకటించాలనేది ఆర్ఎస్ఎస్ మౌలిక సిద్ధాంతం. ఎస్సీలకు సమానత్వం, హక్కులు లేని హిందూ రాష్ట్రం కావాలని ఆర్ఎస్ఎస్ రెండో సర్‌సంఘ్ చాలక్ గోల్వాల్కర్ రాశారు. దురదృష్టవశాత్తూ దళితులకు కూడా సమాన హక్కులు ఇచ్చారని రాశారు. పదేళ్ల తర్వాత రిజర్వేషన్లు 2015లో తొలగించాలని సూచించారు. ఆయన చెప్పిన గడువు దగ్గరికి వచ్చింది కాబట్టి ఇప్పుడు రద్దుకు యత్నిస్తున్నారు. గత లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ కూడా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడారు.

### బెదిరించే ప్రయత్నం విరమించుకోవాలి

మండల్ కమిషన్ బీసీలకు 27శాతం రిజర్వేషన్లకు సిఫారసు చేసినప్పుడు బీజేపీ నిరసన ఉద్యమం చేసింది. బీసీ రిజర్వేషన్లు సమ్మతమేనని 9 మంది సభ్యుల సుప్రీం ధర్మాసనం తీర్పు చెప్పింది. ఈ ఎన్నికలు రాజ్యాంగాన్ని మార్చాలా? మార్చకూడదా? అనే అంశంపై మాత్రమే జరుగుతున్నాయి. ఈసారి బీజేపీకి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడతాయి. రిజర్వేషన్లు పెంచాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయండి. వాళ్ల ముందు లొంగిపోతానని ఈ ఢిల్లీ సుల్తానులు ఎందుకు అనుకుంటున్నారో నాకు అర్థం కావట్లేదు. మోదీ, అమిత్ షా నన్ను బెదిరించే ప్రయత్నాన్ని విరమించుకోవాలి'' అని రేవంత్‌రెడ్డి అన్నారు.



## నేను ఇండియాలో లేను

- త్వరలోనే నిజాలు తెలుస్తాయి
- సెక్స్ స్కాండిల్ ఆరోపణలపై సిట్

వివరాలు 3లో

## జూన్‌లో వాలంటరీ వ్యవస్థ



- ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేసి తీరుతాం
- మూడేళ్లలో ఎస్ఎల్బీసీ సొరంగాన్ని పూర్తి చేయిస్తా
- బీఆర్ఎస్ కు ఓటు వేస్తే మూసీలో వేసినట్లే
- రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- రాష్ట్రంలో ఏ అభివృద్ధి చేసినా కాంగ్రెస్ ప్రభుత్వమే చేసింది
- మాజీ మంత్రి జానారెడ్డి
- పార్లమెంట్ ఎన్నికల్లో నా గెలుపు మీ అందరిదీ
- ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి

వివరాలు 2లో

## వరంగల్ గడ్డపై కాంగ్రెస్ గెలుపు పక్కా..!



- కడియం కావ్యకే విజయావకాశాలు అధికం
- కాంగ్రెస్ జెండాకే ప్రజల మద్దతు
- వ్యూహంతో దూసుకుపోతున్న కడియం శ్రీహరి
- ఎస్సీ వర్గాల్లో తనకే తిరుగులేని ఆధిక్యం విపక్షాల కుతంత్రాలు ఫలించడం కష్టమే
- కడియానికి వ్యతరేకంగా ఏకమవుతున్న బీజేపీ, బీఆర్ఎస్
- ప్రచారంలో దూసుకుపోతున్న కడియం కావ్య
- నాలుగు నెలలు అవుతున్నా హస్తానికి తగ్గని క్రేజ్
- కాంగ్రెస్ శ్రేణులకు జన నీరాజనాలు

వివరాలు 2లో



## కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై 48 గంటలపాటూ ఈసీ నిషేధం

- కాంగ్రెస్ నేతలపై వివాదాస్పద వ్యాఖ్యలే కారణం
- బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటలు బ్యాన్
- తీవ్రంగా స్పందించిన కేటీఆర్
- రేవంత్ కామెంట్లు ఈసీకి ప్రవచనాల్లా వినిపిస్తున్నాయా? అంటూ ఫైర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై 48 గంటల పాటు ఈసీ నిషేధం విధించింది. ఈ రోజు రాత్రి 8 గంటల నుంచి 48 గంటల పాటు కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై నిషేధం విధించినట్లు ఈసీ వెల్లడించింది. కాంగ్రెస్ నేతల ఫిర్యాదు మేరకు కేసీఆర్‌పై ఈసీ చర్యలు తీసుకుంది. సిరిసిల్లలో కాంగ్రెస్ నేతలపై కేసీఆర్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేత

మిగతా 2లో



## మోడీని మూడోసారి ప్రధాని చేద్దాం

- బీజేపీని 400 సీట్లలో గెలిపించండి
- కేంద్రహోంమంత్రి అమిత్ షా
- పాతబస్తీలో పర్యటన

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మోడీని మూడోసారి ప్రధానిగా చేద్దామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పిలుపునిచ్చారు. భాజపాను 400 సీట్లలో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సికింద్రాబాద్, హైదరాబాద్ ఎంపీ అభ్యర్థులు కిషన్‌రెడ్డి, మాధవీలతకు మద్దతుగా అమిత్ షా బుధవారం రాత్రి హైదరాబాద్‌లో రోడ్ షో నిర్వహించారు. లాల్‌ధర్వాజా ఆలయం నుంచి ప్రారంభమైన రోడ్ షో సుధా టాకీస్ వరకు కొనసాగింది. భాజపా శ్రేణులతో పాటు స్థానిక ప్రజలు భారీగా తరలి వచ్చారు. దారి పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ అమిత్ షా ముందుకు సాగారు. అమిషా పర్యటన సందర్భంగా లాల్‌ధర్వాజా నుంచి సుధా టాకీస్ వరకు ప్రధాన రహదారి కాషాయమయమైంది.

## సీఎం పదవికి రేవంత్ పనికి రాడు

వివరాలు 2లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com




# జూన్‌లో వాలంటరీ వ్యవస్థ

**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**

ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బుధవారం నల్గొండ పట్టణంలోని MNR గార్డెన్స్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన నల్గొండ నియోజకవర్గ బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ రుణమాఫీ చేయకపోతే దేనికైనా రెడీ అని, ప్రజలకు ముందుకు వెళ్ళమని మంత్రి పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. అధికారం కోల్పోవడంతో పాటు కవిత జైలుకు వెళ్లడంతో కెసిఆర్ ,కేటీఆర్, హరీష్ రావులు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. లక్షల కోట్లు సంపాదించుకున్న కుటుంబం పరిస్థితి ఏమైందో ప్రజలందరికీ తెలుసునని వ్యాఖ్యానించారు.హరీష్‌రావు రెండు పేజీల దొంగ రాజీనామా లెటర్ రాసుకు వచ్చిందని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మూసిలో వేసినట్లేనని అన్నారు.దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబం సోనియా గాంధీదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు. మతసామరస్యానికి ప్రతీక కాంగ్రెస్ పార్టీ అని ఈ విషయాన్ని రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ద్వారా నిరూపించాడని పేర్కొన్నారు. మత విద్వేషాలతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజకీయం చేస్తుందని విమర్శించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పట్టించుకోలేదని విమర్శించారు. వచ్చే మూడేళ్లలో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేయిస్తానని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

పార్లమెంట్ ఎన్నికలు పూర్తయిన వెంటనే రూ.700 కోట్లతో నల్గొండ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి అందరం టీం వర్క్ గా పని చేస్తున్నామని అన్నారు. నల్లగొండ నియోజకవర్గంతో పాటు జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన తీసుకువస్తానని తెలిపారు. నాకు పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. జూన్ 2 నుంచి నల్గొండ నియోజకవర్గంలో ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా వాలంటరీ వ్యవస్థ తీసుకువచ్చి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి నా గౌరవాన్ని కాపాడాలని కోరారు. 75 వేల నుంచి నుంచి లక్ష మెజార్టీ తీసుకురావాలని అన్నారు.ఈ ఎన్నికల తర్వాత సర్పంచ్, స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులను గెలిపించే బాధ్యత తాను, రఘువీర్ రెడ్డి తీసుకుంటామని పేర్కొన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన గుత్తా అమిత్ రెడ్డికి స్వాగతం పలికి, ఆయనకు మంచి భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డిని దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులను కోరారు.

మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ప్రాజెక్టులు కట్టింది, గ్రామాలకు విద్యుత్ తీసుకువచ్చింది, ఇందిరమ్మ ఇల్లు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చింది..తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదని బీఆర్ఎస్, బిజెపి నాయకులు పేర్కొనపట్ల ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు శ్రీశైల సొరంగం మార్గాన్ని 30 కిలోమీటర్లు పూర్తిచేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం 10 కిలోమీటర్లు కూడా పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తన గెలుపు మీ అందరి గెలుపు అని వ్యాఖ్యానించారు. ఎంపీగా తన గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తం కుమార్ రెడ్డిల అడుగుజాడలో నడుస్తూ నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడతానని అన్నారు. ఈ ఎన్నికల్లో తన గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా కష్టపడి పని చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, ఇన్చార్జి నిరంజన్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్ది సుమన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండేటి మల్లయ్య, తిప్పర్తి జడ్పిటిసి పాశం రాం రెడ్డి, మదర్ డైరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, మహమ్మద్ బషీర్, ఇంతియాజ్ హుస్సేన్, పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

# వరంగల్ గడ్డపై కాంగ్రెస్ గెలుపు పక్కా..!

- కడియం కావ్యకే విజయావకాశాలు అధికం
- కాంగ్రెస్ జెండాకే ప్రజల మద్దతు
- వ్యూహంతో దూసుకుపోతున్న కడియం శ్రీహరి
- ఎస్సీ వర్గాల్లో తనకే తిరుగులేని ఆధిక్యం
- విపక్షాల కుతంత్రాలు ఫలించడం కష్టమే
- కడియానికి వ్యతిరేకంగా ఏకమవుతున్న బీజేపీ, బీఆర్ఎస్
- ప్రచారంలో దూసుకుపోతున్న కడియం కావ్య
- నాలుగు నెలలు అవుతున్నా హస్తానికి తగ్గని క్రేజీ
- కాంగ్రెస్ శ్రేణులకు జన నీరాజనాలు

**విశాలభారతీ,స్టేట్ బ్యూరో:**

ఒరుగల్లు గడ్డపై మరోసారి కాంగ్రెస్ రెపరెపలు ఫక్కా. అసెంబ్లీ ఎన్నికలు ముగిసి అయిదు నెలలు అవుతున్నా ప్రజల్లో కాంగ్రెస్ కు క్రేజీ ఏమాత్రం తగ్గలేదు. పార్లెమంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీలో ఉన్న కడియం కావ్య గెలుపు నల్లేరు మీద నడక మాదిరిగా ఉండనుందని క్యాడర్ నమ్మకంగా ఉన్నారు. వరంగల్ రాజకీయాల్లో కడియం శ్రీహరిది మచ్చలేని చరిత్ర. ఎవరెన్ని అబద్దాలు ప్రచారం చేసిన, అవినీతి ఆరోపణలు చేసినా ప్రజలు మాత్రం కడియం ఫ్యామిలీకే మద్దతుగా నిలుస్తారని సర్వేలు స్పష్టంగా చెబుతున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ నుంచి సరైన అభ్యర్థులే లేకపోవడంతో కాంగ్రెస్ విజయం ఫక్కా అని అనుకుంటున్నారు.

### సేవలతో ప్రజలకు దగ్గరై..

కడియం కావ్య వైద్యురాలు. సామాజిక కార్యకర్త, రాజకీయ నాయకురాలు. ఆమె కడియం ఫౌండేషన్ ద్వారా వివిధ సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తు ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. వాటిని చూసే ఆమెకు కాంగ్రెస్ ఎంపీగా అవకాశం ఇచ్చింది. ఆమె దక్కన్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ చేశాక, ఉస్మానియా మెడికల్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎండి (పాథాలజీ) పూర్తి చేసి, వరంగల్‌లో కాకతీయ మెడికల్ కాలేజిలో సీనియర్ రెసిడెంట్ డాక్టర్‌గా పని చేస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

### తండ్రి అడుగుజాడల్లో రాజకీయాల్లోకి..

కడియం కావ్య తన తండ్రి కడియం శ్రీహరి అడుగుజాడల్లో రాజకీయాల్లోకి వచ్చింది. 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఆమెను మార్చి 13న వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించాడు. కానీ ఆమె మార్చి 29న వరంగల్ లోక్‌సభ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ నుంచి తప్పుకొంటున్నట్లు, పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించింది. బీఆర్ఎస్ పార్టీలో అవినీతి రాజకీయాలు, క్యాడర్ నుంచి మద్దతు లేకనే పార్టీని వదులుతున్నట్లు లేఖ రాసి మరి తప్పుకున్నారు. ప్రజలు మేలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. 10 ఏండ్ల కేసీఆర్ గడీల పాలనను బద్దలుకొట్టిన రేవంత్ జట్టులో చేరితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని నమ్మి కాంగ్రెస్ జెండాను భుజాన వేసుకున్నారు. కడియం కావ్య 2024 మార్చి 31న బీఆర్ఎస్ పార్టీని వీడి తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరింది. ఆమెను ఏప్రిల్ 1న వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.

### కాంగ్రెస్ లోనే దళితులకు పెద్దపీట

కాంగ్రెస్ పార్టీ త్యాగాల పార్టీ ,దళితులకు సముచిత స్థానం దక్కేది అని ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే దక్కుతుందని మే 13న జరిగే ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తు పైన వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రచారంలో చెబుతున్నారు. ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావాల్సిందే. బీఆర్ఎస్ పార్టీ, మందకృష్ణ మాదిగ బీజెపే పార్టీకి ఏజెంట్లుగా పని చేస్తున్నా ధైర్యంగా ముందుకుపోతున్నారు. ఎన్ని ఆరోపణలు చేస్తున్న వాటిని ప్రజలు పట్టించుకోవడం లేదు. జిల్లాలో కడియం ఫ్యామిలీ అంటే అందరికీ తెరిచిన పుస్తకమే. నమ్మొక ద్రోహానికి మారు పేరైన బీఆర్ఎస్ నుంచి రావడమే మంచిగ అయిందని ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా మందకృష్ణ మాదిగ తన పంతాన్ని మార్చుకొని దళిత బిడ్డ అయినా డాక్టర్ కడియం కావ్య గెలుపునకు సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.

### బీఆర్ఎస్ గడీ బద్దలు

వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో ఉన్న స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, పరకాల, పశ్చిమ వరంగల్, తూర్పు వరంగల్, వర్ధన్నపేట, భూపాలపల్లి అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజారీటి ఉంది. ఇందులో స్టేషన్ ఘన్ పూర్ తప్పితే అన్ని స్థానాల్లో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయబావుటా ఎగురేసింది. గతంలో బీఆర్ఎస్ కు మద్దతుగా నిలిచిన ప్రజలు.. గత ఎన్నికల్లో ఆపార్టీకి కర్రు కాల్చి వాత పెట్టారు. అన్నిస్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడగొట్టారు. స్టేషన్ ఘన్ పూర్ నుంచి పోటీ చేసి గెలుపొందిన కడియం శ్రీహరి ఆ పార్టీకి గుడ్ బై చెప్పి, రేవంత్ జట్టులో చేరారు. కాంగ్రెస్ తోనే ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తారని ప్రచారంలో ఆయన నమ్మకంగా చెబుతున్నారు. ప్రజలు కూడా అదే విధంగా కాంగ్రెస్ కె తమ ఓటు అంటూ బహిరంగంగానే తెగేసి చెబుతున్నారు.

### రికార్డు మెజార్టీ ఫక్కా

ఎమ్మెల్యే ఎన్నికల్లో ఏ విధంగానైతే మెజారిటీ తెచ్చారో, అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అంతకన్నా రెట్టింపు మెజార్టీ రానుందని క్యాడర్ నమ్మకంగా ఉంది. మరోవైపు మతాంతర వివాహంపై కడియం కావ్య ధీటుగా స్పందించారు. ఇతర మతం వారిని మ్యారెజీ చేసుకున్నంత మాత్రాన కులం అనేది మారదని, కావాలనే తన వ్యక్తిగత జీవితంపై దాడులు చేస్తున్నారని మండిపడుతున్నారు. తనది ఎస్సీ వర్గమేనని, కావాలనే ప్రజలను కన్ఫ్యూజ్ చేయడానికి లేనిపోని ఆరోపణలు తనపై క్రియేట్ చేస్తున్నారని తెలిపారు. తమపై భూకబ్జాలు, రౌడియిజం, అవినీతి లాంటివి చెప్పడానికి ఏమీ లేవు కాబట్టి.. అందుకే తన పర్సనల్ లైఫ్‌ను బయటకు తీసుస్తున్నారని చెప్పారు.



### ఈసారి సీన్ రివర్స్?

దేశ రాజకీయాల్లో వరంగల్ లోక్‌సభ స్థానంకు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయా పార్టీల మధ్య హోరాహోరీ పోరు జరిగింది. టిఆర్ఎస్ అభ్యర్థి పసునూరి దయాకర్ 2019 సార్వత్రిక ఎన్నికల్లో 3,50,298 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి మొత్తంగా 6,12,498 ఓట్లు సాధించారు. పసునూరి దయాకర్ తన ప్రత్యర్థి కాంగ్రెస్ కి చెందిన దొమ్మాటి సాంబయ్య పై విజయం సాధించారు. దొమ్మాటి సాంబయ్యకి వచ్చిన ఓట్లు 2,62,200. ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. 2019లో జరిగిన ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో 63.65 % మేరా పోలింగ్ జరిగింది. ప్రస్తుతం 2024 ఈ సారి ఎన్నికలు మరింత హోరాహోరీగా జరిగే అవకాశాలున్నాయి. 2024లో వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆరూరి రమేష్ భారతీయ జనతా పార్టీ నుంచి బరిలో ఉన్నారు.

### బీఆర్ఎస్, బీజేపీ కలిసిపోయాయా?

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్‌ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. హన్మకొండ జిల్లా వాసి, మాదిగ సామాజికవర్గానికి చెందిన డాక్టర్ సుధీర్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. కేసీఆర్ కు విధేయుడుగా ఉండటమే అతని అర్హత. గతంలో బీఆర్ఎస్ లో ఎమ్మెల్యేగా పనిచేసిన రమేష్ బీజేపీ నుంచి పోటీ ఉన్నారు. వీరిద్దరు లోపారికారి ఒప్పందంతో ప్రచారం చేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆయా పార్టీల నేతలే గుసగుసలాడుకుంటున్నారు. మాదిగ సామాజిక ఓట్లను చీల్చి బీఆర్ఎస్ పార్టీకి లబ్ధి చేకూర్చేందుకే రమేష్ ను బీజేపీ బరిలో దింపిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదంతా కేసీఆర్ ఇచ్చిన ప్రణాళికలో భాగంగా జరుగుతున్నదని ఆయా పార్టీల నేతలో చెవులుకొరుక్కుంటున్నారు. ప్రజలు వివక్షతతో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిల్వాలని కాంగ్రెస్ నేతలు కోరుతున్నారు.

# కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై 48 గంటలపాటూ ఈసీ నిషేధం

**మొదటిపేజీ తరువాయి**

నిరంజన్ రెడ్డి ఈసీకి ఫిర్యాదు చేశారు.

### తెలంగాణ కీ ఆవాజ్ మీదే నిషేధం విధిస్తారా?

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై ఎన్నికల కమిషన్ నిషేధం విధించడం పట్ల ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఏకంగా తెలంగాణ కీ ఆవాజ్ కేసీఆర్ గొంతుపైనే నిషేధమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్విట్టర్ (ఎక్స్ ) వేదికగా ఈసీ నిర్ణయాన్ని తప్పుబట్టారు. మోడీ విద్వేష వ్యాఖ్యలు ఈసీకి వినిపించలేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. వేలాది మంది ప్రజలు ఫిర్యాదు చేసినా మోదీపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి బూతులు ఈసీకి ప్రవచనాల్లాగా అనిపించాయా? అని నిలదీశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దరిద్రపు నోటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఇది బడే భాయ్..చోటే భాయ్ కలిసి చేసిన కుట్ర కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ పోరుబాటతో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎందుకు వణికిపోతున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. మీ అహంకారానికి, వ్యవస్థల దుర్వినియోగానికి తెలంగాణ ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ అరిచేతిలో వైకుంఠం చూపించి ఆరు గ్యారంటీలతో దగా చేసింది - ఎంఎల్ఏ కేసీఆర్

**విశాల భారతి,స్టేట్ బ్యూరో;**

ఆరు గ్యారంటీలతో రాష్ట్ర ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక దగా చేస్తోందంటూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించారు. బోగస్ హామీలతో అధికార పీఠమెక్కి పథకాలను అమలు చేయకుండా తప్పించుకుంటోందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఇవాళ మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కవితకు మద్దతుగా కేసీఆర్ రోడ్‌షో నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటిని సక్రమంగా అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనే దిక్కులేక రైతులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి ఉసురుపోసుకుంటుందని విమర్శించారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని, ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో



గిరిజనులను గౌరవించలేదని, బీఆర్ఎస్ హయాంలో సేవాలాల్ భవన్ నిర్మించామని తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌పై గిరిజనులు ప్రతాపం చూపించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం 48గంటలు పాటు తాను ప్రచారం చేయకుండా నిషేధం విధించడంపై స్పందించిన కేసీఆర్, లక్షలాదిగా ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు 96గంటలు అవిశ్రాంతంగా పనిచేస్తారని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమను దగా చేసిందని ఓటర్లు ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారని కేసీఆర్ అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులు ఎలా ఉన్నారు, ఇప్పుడు ఎలా ఉన్నారో పరిశీలించుకోవాలని ఆయన అన్నదాతలకు సూచించారు. మాయమాటలతో ఓట్లు వేయించుకొని ఓటర్లను మోసం చేసి హస్తం నేతలు అక్రమార్జనలకు తెరదీశారని ఆరోపించారు. దిల్లీకి కప్పం కట్టేందుకు రేవంత్ రెడ్డి అవినీతికి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతల మధ్య సఖ్యత లేదని, వారికి అధికార దాహం తప్ప ప్రజా సంక్షేమం పట్టదని మండిపడ్డారు. ఎవరికి వారు యమునా తీరే అన్నట్లు కాంగ్రెస్ నేతల నైజం సాగుతోందని ఎద్దేవా చేశారు.

# ఫేక్ వీడియో సృష్టిలో రేవంత్ మొదటి ముద్దాయి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

ఫేక్ వీడియో సృష్టిలో రేవంత్ రెడ్డి మొదటి ముద్దాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపణలు చేశారు. న్యాయస్థానాల్లో దోషులను బోనులో నిలబెడతామని, ఫేక్ వీడియోల సృష్టిలో ఎవరి ప్రమేయం ఉన్నా జైలు ఊచలు లెక్కపెట్టక తప్పదని కిషన్ రెడ్డి హెచ్చరించారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం తీరు ఆందోళనకరంగా ఉందని ఆయన ఎద్దేవాచేశారు. సీఎం నిజస్వరూపం రోజురోజుకూ బయటపడుతోందని మండిపడ్డారు. నాలుగు నెలల్లో రేవంత్ ప్రతిష్ట ప్రజల్లో దిగజారిందని తెలిపారు. రేవంత్ అపరిపక్వంగా, అహంకారంగా వ్యవహరిస్తున్నారని, నిజానికి గాడిదాలు గుడ్లు పెట్టవని, మరి భూ ప్రపంచంలో గాడిదలకు గుడ్లు ఎలా పుట్టిస్తారో అది రేవంత్ రెడ్డికే తెలుసని కిషన్ రెడ్డి సెటైర్లు వేశారు. తెలంగాణ ప్రజలకు తానేమీ చేయలేనని చెప్పేందుకే సీఎం రేవంత్ గాడిద గుడ్డును నెత్తిపై పెట్టుకొని మాట్లాడుతున్నారన్నారు. రేవంత్ మాట్లాడిందే.. మార్ఫింగ్ లో ఉందని, రేవంత్ ఏనాడైనా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాడా? అని ప్రశ్నించారు. టీడీపీలో ఉంటూ తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా మాట్లాడాడని మండిపడ్డారు. తెలంగాణ గురించి మాట్లాడే హక్కు



రేవంత్ కు లేదన్నారు. రేవంత్..తెలంగాణ పౌరుషాన్ని కాంగ్రెస్ ఢిల్లీ బాసులకు తాకట్టు పెడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. రేవంత్.. గుజరాత్ వరకు వెళ్లనవసరం లేదని, ఆయనకు తాము చాలని, ముందు తమను దాటాలని సవాల్ చేశారు. టెలిఫోన్ ట్యాపింగ్, వీడియో ఎడిటింగ్ రెండు నేరాలేనని, రానున్న లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ ను పాతర వేయడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ మెతక వైఖరితో ఉందని ఆయన ఫైరయ్యారు. రేవంత్ కాకమ్మ కథలు చెప్పి కాలం వెళ్లదీయొద్దని సూచించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈనెల 5న మరోసారి రాష్ట్రానికి రానున్నట్లు కిషన్ రెడ్డి స్పష్టంచేశారు. 8న ప్రధాని నరేంద్ర మోడీ పర్యటిస్తారన్నారు. వీరితో పాటు జాతీయ నేతలు కూడా తెలంగాణకు వస్తారన్నారు.




# బోయిన్పల్లిలో కాంగ్రెస్ రోడ్ షో

- ప్రత్యేకం ఆకర్షణగా నిలిచిన మైనంపల్లి హనుమంత రావు
- తరలివచ్చిన అశేష జనవాహిని

**విశాలభారతి,కంటోన్మెంట్ :** కంటోన్మెంట్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అదిరిపోయేలా రోడ్ షోను నిర్వహించింది. ఉప ఎన్నికల బరిలో నిలిచిన ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్, మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి రోడ్ షోలో పాల్గొని ప్రజలకు అభివాదం చేసి ఓట్లు అడిగారు. కాగా మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రజలను మెప్పించే ప్రయత్నం చేశారు. కంటోన్మెంట్ వార్డ్ 1 న్యూ బోయిన్పల్లి పరిధిలోని పెన్షన్ లైన్, అంబేద్కర్ చౌరస్తా, ఏడుగుళ్ళు, పెద్ద తోకట తదితర ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోకు ప్రజల నుండి భారీ ఎత్తున స్పందన లభించింది,అడుగడుగునా ప్రజలు జననీరాజనం పట్టి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్రెడ్డి , కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ పాల్గొన్నారు.రోడ్ షో లో పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు అభిమానులు తరలి రావడంతో జనసంద్రంగా మారింది, నేతలకు స్థానిక ప్రజానీకం నీరాజనం ఫలికారు.భారీ ఎత్తున కాంగ్రెస్ జెండాలతో నినాదాలతో స్వాగతం పలుకుతూ విశేష రోడ్ షో కొనసాగింది.దీంతో బోయిన్పల్లి పురవీధులన్నీ కిక్కిరిసి మూడు రంగుల మయంగా మారింది, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ గారు మరియు పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకుంటామని ఉత్సాహంతో కార్యకర్తలు, నాయకులు రోడ్ షోలో పాల్గొనడం విశేషం గమన హారం. ఈ రోడ్ షో తో కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎదురులేని శక్తిగా నిలుస్తుంది పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు గారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యాన్ని, పేద బడుగు బలహీన వర్గాలని అందించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి గారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు తండోప తండాలుగా ముందుకు వస్తున్నారు ఇందుకు ఈ రోడ్ షోనే నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెన్నెల గద్దర్,ఆర్టీసీ మాజీ చైర్మన్ కొత్త సంగారెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిబి దేవుడు,నక్క ప్రభాకర్ గౌడ్, జంపన్న ప్రతాప్ , ముప్పిడి గోపాల్ ,ముప్పిడి మధుకర్,మహిళా నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, అభిమానులు,కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సిఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** సిఐటియూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం చందా నగర్, మియాపూర్, హూడ కాలనీలలోని విద్యుత్ కార్యాలయాల్లో సిపిఎం శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి సి. శోభన్, కమిటీ మెంబర్లు వి. మాణిక్యం, కొంగరి కృష్ణలు వివిధ కార్మిక సంఘాల నాయకులతో కలిసి మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు జగదీష్, మియాపూర్ లో, ఆనంద్ చందా నగర్ లో మేడే ఉత్సవాలు పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు శోభన్, మాణిక్యం మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం 8 గంటల పని విధానాన్ని తమ రక్తాన్ని చిందించి సాధించుకునరని, గుర్తు చేశారు. కార్మికులు,ఉద్యోగులు, పోరాడి సాధించుకున్న హక్కుల్ని నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని, వారికి పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సంపద సృష్టించే కార్మికులకు కనీస వేతనాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల పరిస్థితి ఇంకా దారుణంగా తయారైందన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో కార్మిక, పేద,బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని కోరుకునే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు మహేందర్, శివకృష్ణ,నాగమణి,యశోద, శివ లీల, ముత్తమ్మ,విద్యుత్ కార్మికులు అంగన్వాడీ కార్మికుల మున్సిపల్ కార్మికులు ఆయా రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

**కూకట్ పల్లి,విశాలభారతి:** కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా జీహెచ్ఎంసి కార్మికులను బుధవారం కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని 5వ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయం వద్ద జీహెచ్ఎంసీ కార్మికులకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు అల్పాహార అందించారు. ఈ సందర్భంగా హక్కుల కోసం పోరాడిన కార్మికుల విజయ గీతిక శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక మేడే కార్మిక సోదర సోదరిమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రజల శ్రమను దోచుకున్న సమయంలో మేము మనుషులమే మా శక్తికి కూడా పరిమితులు ఉంటాయని, ఈ వెట్టి చాకిరి మేము చేయలేమని పనిముట్లు క్రింద పడేసి 8 గంటల పని దినం కోసం పోరాటాలు చేశారని, చివరకు ప్రాణాలు సైతం త్రుణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాటానికి నిదర్శనమని,1923 లో మొదటిసారిగా భారత దేశంలో మేడే పాటించడం జరిగినదని, దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించే కార్మికులే ఈ దేశానికి పట్టుకొమ్ములని, తమ కష్టముతో సమాజ సంపదను పెంచేది కార్మికులేనని , శ్రామికులు తమ హక్కులను సాధించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కొల్లా శంకర్, డివిజన్ ప్రెసిడెంట్ కలిగినడి ప్రసాద్, అంజి , పులగం సుబ్బు , సత్య సాయి , గుణశేఖర్, నవీన్ , మోటిపల్లి శివ ,మారుతి , చిన్నందేవ సహాయం తదితరులు పాల్గొన్నారు.

## నేను ఇండియాలో లేను

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

లోక్‌సభ ఎన్నికల వేళ సంచలనం సృష్టించిన అభ్యంతకర వీడియోల స్కాండల్ పై హసన్ సిట్టింగ్ ఎంపీ, జేడీ(ఎస్) నేత ప్రజ్వల్ రేవణ్ణ తొలిసారి స్పందించారు. త్వరలోనే నిజం నిగ్గు తేలుతుందని అన్నారు. ప్రజ్వల్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయనను జేడీఎస్ సస్పెండ్ చేస్తూ, షోకాజ్ నోటీసు ఇచ్చింది. దీనికి ముందే రేవణ్ణ బెంగళూరు నుంచి జర్మనీ వెళ్లిపోయారు. 'విచారణకు హాజరయ్యేందుకు నేను బెంగళూరులో లేను. ఈ విషయాన్ని బెంగళూరు సీఐడీకి మా లాయర్ ద్వారా తెలియజేశాను. త్వరలో నిజం నిగ్గు తేలుతుంది'' అని ప్రజ్వల్ బుధవారంనాడు 'ఎక్స్' సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేశారు.

### సిట్ దర్యాప్తు

ప్రజ్వల్‌పై వచ్చిన సెక్స్ స్కాండిల్ ఆరోపణలపై కర్ణాటక ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో కూడా ప్రత్యేక విచారణ బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. ప్రజ్వల్ అనేక మంది మహిళలను లైంగికంగా వేధించారనే ఆరోపణలపై అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బీకే సింగ్ సారథ్యంలో ఈ సిట్ బృందం ఏర్పాటైంది



## హెచ్ సియు హ్యుమానిటీస్ డీన్‌గా ఆచార్య జంధ్యాల ప్రభాకర్ రావు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హెచ్ సియు,మానవీయ శాస్త్రాల విభాగం నూతన డీన్ గా ఆచార్య జంధ్యాల ప్రభాకర్ రావు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గత మూడేళ్ల పాటు డీన్ గా ఆచార్య వి. కృష్ణ నుండి ఈ బాధ్యతలు తీసుకున్నారు. ఆచార్య వి.కృష్ణ డీన్ గా తన మూడేళ్ల కాలంలో నూతన అధ్యాపకుల రిక్రూట్మెంట్ లోను, పదోన్నతులు కల్పించడంలోని చురుకైన పాత్రను నిర్వహించారని, మానవ శాస్త్రాల విభాగం అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని ఈ సందర్భంగా పాల్గొన్న వివిధ శాఖ అధ్యక్షులు, ఆచార్యులు ప్రశంసించారు. తన విధిని తాను నిర్వర్తించాననీ, తనకు సహకరించిన అందరికీ ఆచార్య వి. కృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆంగ్ల, తెలుగు, హిందీ, సంస్కృతం, ఫిలాసఫీ తదితర శాఖల అధ్యక్షులు ఆచార్య డి.మురళీ మనోహర్, ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య సిహెచ్. అన్నపూర్ణ, ఆచార్య అంబా కులకర్ణి, ఆచార్య అరుళ్ మోజీ, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య లక్ష్మీ నారాయణ లెంకా, ఆచార్య పిల్లలమర్రి రాములు,ఆచార్య గోనానాయక్, ఆచార్య హైమవతి, డా.పి. విజయ్ కుమార్, సురేష్ కుమార్, భవానీ శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ది ప్రజా సంక్షేమ పాలన

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- దేవరుప్పల, కొడకండ్ల మండలాల్లో కాంగ్రెస్ లో భారీగా చేరికలు
- కలిసి కట్టుగా పని చేద్దాం
- కడియం కావ్యను గెలిపిద్దాం



**పాలకుర్తి, విశాలభారతి:**

కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజా సంక్షేమ పాలనని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం దేవురుప్పల, కొడకండ్ల మండలలాకు చెందిన సుమారు 200 మంది బిఆర్ఎస్, పార్టీ నుండి నాయకులు, యువకులు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేసి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం కృషి



చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ. కొడకండ్ల మండల అధ్యక్షులు ధరవత్ సురేష్ నాయక్. దేవురుప్పల మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, ధర్మ రెడ్డి, పాండు కృష్ణ, యకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులు, బిక్షపతి, గ్రామ పార్టీ నాయకులు నక్క సారయ్య, గిరగానీ, క్రాంతి కుమార్ మహేందర్, తదితరులు, పాల్గొన్నారు.

## గవర్నర్ గా ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రొటోకాల్ పాటించలే

- బీజేపీ తెలంగాణ స్టార్ క్యాంపెయినర్ తమిళి సై

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**



రాష్ట్ర గవర్నర్ గా ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడూ ప్రొటోకాల్ పాటించలేదని బీజేపీ తెలంగాణ స్టార్ క్యాంపెయినర్ తమిళి సై అన్నారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం మీడియాతో ఆమె మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలతో ఎక్కువగా లబ్ధి చేకూరాలంటే లోక్ సభ ఎన్నికల్లో మోడీని గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రజలతో తనకు ఆత్మీయ అనుబంధం ఉందని, ఆ అనుబంధం ఇంకా పటిష్టంగా మారిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు చాలా ప్రేమ కలిగిన వారని తమిళి సై కొనియాడారు. తనను ఒక సోదరిలా చూసుకున్నారని గుర్తుచేసుకున్నారు. కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి రాబోతుందని ఆమె జోస్యం చెప్పారు. రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్.. బీజేపీపై దుష్ప్రచారం చేస్తోందని తమిళి సై విమర్శలు చేశారు. ఇకపోతే రాజ్యాంగం మార్చే ఉద్దేశ్యం లేదని స్వయంగా ప్రధాని మోడీ చెప్పారని, తానే రక్షగా ఉంటానని అన్నారని తెలిపారు. నేషనల్ ఓబీసీ కమిషన్ కు చట్టబద్ధత కల్పించడమే దీనికి నిదర్శనంగా ఆమె చెప్పుకొచ్చారు. దీనికి చైర్మన్ గా ఆరుసార్లు ఎంపీగా గెలిచిన వ్యక్తి ఉన్నారని వివరించారు. తమిళనాడులో బీజేపీ కచ్చితంగా మంచి ఫలితాలు సాధిస్తుందని, తాను ఈసారి చెన్నై సౌత్ నుంచి విజయం సాధిస్తానని జోస్యం చెప్పారు. తెలంగాణలో కూడా మెజారిటీ సీట్లు గెలుస్తామని పేర్కొన్నారు. ఎక్కువ సీట్లు గెలుచుకునేలా తెలంగాణ వ్యాప్తంగా ప్రచారం చేయనున్నట్లు ఆమె స్పష్టంచేశారు. ఈ ఎన్నికలు ప్రధాని కోసం జరుగుతున్నాయని, ప్రజలు ఇప్పటికే ఎవరికి ఓటేయాలో డిసైడయ్యారని తమిళి సై తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒకరు కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారు ఉంటారని, ఈ అంశమే తమకు బలంగా మారుతుందని వివరించారు.

## సీఎం పదవికి రేవంత్ పనికి రాడు

- ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప చేతలు లేవు
- అబద్ధపు పునాదులపై కాంగ్రెస్ చరిత్ర
- రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని భగవత్ చెప్పారు
- రాజ్యాంగాన్ని మార్చబోమని మోడీ స్పష్టంచేశారు
- మార్ఫింగ్ వీడియోల వెనుక చైనా కమ్యూనిస్టులున్నారా?
- రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**



రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి ఏమాత్రం పనికిరాడని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఘాటు విమర్శలు చేశారు. ఆయనవి ఊక దంపుడు ఉపన్యాసాలు తప్ప చేతలు లేవని విమర్శలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ సంస్కృతికి రేవంత్ రెడ్డి కొత్త అని ఆయన పేర్కొన్నారు. ఆయన ముందు కాంగ్రెస్ చరిత్ర తెలుసుకోవాలని లక్ష్మణ్ సూచించారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, అంబేద్కర్ ను అవమానపరిచింది కాంగ్రెస్ అని ఆయన ధ్వజమెత్తారు. లోకికవాదంపై కాంగ్రెస్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని చురకలంటించారు. నెహ్రూ నుంచి రాహుల్ గాంధీ వరకు రాజ్యాంగం ధ్వంసమవుతూనే ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ చరిత్రే అబద్ధపు పునాదుల మీద నిర్మించబడిందని ఘాటు విమర్శలు చేశారు. అధికారానికి దూరంగా కాంగ్రెస్ ఉండలేక పోతోందని ఫైరయ్యారు. మోడీ ప్రభుత్వాన్ని విమర్శించేందుకు కాంగ్రెస్ కు ఎలాంటి తప్పు దొరకడం లేదని, అందుకే తప్పుడు ప్రచారాలు చేస్తూ బురద జల్లే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి మొహం ఎక్కడ పెట్టుకుంటారని ఆయన చురకలంటించారు. రాజ్యాంగాన్ని మారుస్తారంటూ కాంగ్రెస్ పార్టీ విష ప్రచారం చేస్తోందని, మోడీ బతుకున్నంత కాలం రాజ్యాంగాన్ని ఎవరూ కదిలించలేరని ప్రధానియే స్పష్టం చేశారన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి వీడియోలనే మార్ఫింగ్ చేశారంటే కాంగ్రెస్ వెనుక ఎవరున్నారనేది తేలాలన్నారు. అమిత్ షా మార్ఫింగ్ వీడియోల వెనుక చైనా కమ్యూనిస్టులున్నారా? అని లక్ష్మణ్ ప్రశ్నించారు. వీడియోలను మార్ఫింగ్ చేసి, విష ప్రచారం చేసే దిగజారుడు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ పాల్పడుతోందని మండిపడ్డారు. మతపరమైన రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమన్నారు. బీసీల రిజర్వేషన్లను ముస్లింలు తన్నుకుపోతున్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం ఫైల్స్ ను కాంగ్రెస్ ఎందుకు తొక్కిపెట్టిందని లక్ష్మణ్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యలో ఒప్పందం ఉంది కాబట్టే కాళేశ్వరం ఫైల్స్ ముందుకు కదలడం లేదన్నారు. మద్యం కుంభకోణంలో భాగస్వామిగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీతో కాంగ్రెస్ పార్టీ చేతులు కలపడం వెనుక ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగ కులాలకు న్యాయం చేయాలని మోడీ చూస్తున్నారని వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు ఇవ్వకుండా ఎస్సీ వర్గాన్ని కాంగ్రెస్ అవమానపరిచిందని లక్ష్మణ్ మండిపడ్డారు.



## కాంగ్రెస్ లో చేరిన వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి

**ఎల్బీనగర్ విశాలభారతి :**

ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ బి జె పి పార్టీ కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమమని, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమానికి ఆకర్షితులై పీసీసీ అధ్యక్షులు, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ , తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి , ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ , లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి , మెరుగు రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

## క్యాన్సర్ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం



**హైదరాబాద్, విశాలభారతి:**

టీఎన్జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ మాజీదుల్లా హుస్సేని ఆధ్వర్యంలో మంగళవారం మెహదీ నవాబ్ జంగ్ క్యాన్సర్ ఆసుపత్రిలో మధ్యాహ్నం సుమారు 700 రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ కోశాధికారి సయ్యద్ అసద్ఉద్దీన్ హుస్సేని, జిల్లా సభ్యులు కే ఆర్ రాజకుమార్ కుర్రాడి శ్రీనివాస్, శంకర్ ఏవి శ్రీధర్ మరియు ఆసుపత్రి యూనిట్ కార్యదర్శి చంద్రశేఖర్, మిత్రులు ఉస్మాని అలీ ఉస్మాని, ఏపీఆర్ఓ మహమ్మద్ వహీద్, మొహమ్మద్ ముస్తఫా షరీఫ్ మరియు హబీబ్ చావూస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ గారు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా పసుపులేటి సరస్ జన్మదిన వేడుకలు

**కడప, విశాలభారతి:** రాజంపేట మాజీ మంత్రి వర్యులు కిర్తిశేషులు పసుపులేటి బ్రహ్మయ్య కుమారుడు వీర పవన్ కుమార్ గారాల తనయుడు పసుపులేటి సరస్ జన్మదిన సందర్భంగా కడప పట్టణంలో శ్రీ విజయసేవ సమితి ఆశ్రమంలో పండ్లు పంపిణి కార్యక్రమం చేశారు. శ్రీ విజయసేవ సమితి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్టు చైర్మన్ వీర పవన్ కుమార్ ఆ ట్రస్టు ద్వారా నిరుపేదలకి అనాధలకి అబగ్యులకి అందరికి అన్ని విధాలుగా సేవ కార్యక్రమం చేస్తున్నాడు. తండ్రి బాటలో తనయుడు కూడా అదే బాటలో నడవాలని సరస్ పుట్టిన రోజు సందర్భంగా మా ఆశ్రమంలో పండ్లు ఇవ్వడం, పేదలకి కడుపు నిపడం సంతోషంగా ఉందన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

- **కార్మికుల శ్రమతో వచ్చే అదనపు సంపదను పంచాల్సిందే**
- **సీపీఎం జిల్లా కార్యదర్శి భాస్కర్**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** కార్మికులు తమ రక్తం దారపోసి శ్రమిస్తేనే పెట్టుబడిదారులు అదనపు లాభాలు పొందుతున్నారని, ఈ సంపదనంతా కార్మికులకు పంచాల్సిందేనని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను పురస్కరించుకొని తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ, తొర్రూరు, మునగనూర్, బ్రాహ్మణపల్లి, ఇంజాపూర్, కమ్మగూడ, రాగన్నగూడ, తుర్కయాంజాల్ గ్రామాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో వివిధ రంగాల, పరిశ్రమల కార్మికులు ఎర్రజెండా ఎగురవేసి వేడుకలు జరుపుకొన్నారు. అనంతరం తుర్కయంజాల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం నుంచి రొక్కం సత్తిరెడ్డి గార్డెన్ వరకు భారీ ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భాస్కర్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని దినం తీసుకురావడం అంటే శ్రామికుల శ్రమను దోపిడి చేయడమేనన్నారు. పెట్టుబడుదారుల కొమ్ముగాయడమేనని ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల, కర్షకుల జీవితాలతో చెలగాటమాడుతోందని విమర్శించారు. కార్మికులకు వ్యతిరేకంగా కేంద్రం ఉందనడానికి మేడే రోజున ఉపాధి హామీ పనులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేయించడం నిదర్శనమన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మత ఉన్మాద బీజేపీని ఓడించాలని, కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతున్న ఎర్రజెండాకు ఓటేయాలని పిలుపునిచ్చారు. భువనగిరిలో పోటీ చేస్తున్న సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ ను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలన్నారు. చట్ట సభల్లోకి కమ్యూనిస్టులను పంపితేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ సీఐటీయూ నాయకులు ఎం. సత్యనారాయణ, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కరత్, అడ్వకేట్ కె. అరుణ్ కుమార్, నాయకులు భాస్కర్, శంకర్, వెంకట కృష్ణ, శంకరయ్య, మాల్యాద్రి , కృష్ణ, రవి, మధు , శారద, బీరప్ప, బాల్ రాజ్, ఆశీర్వాదం , మాధవ రెడ్డి, జాఫర్, మేతరి దాసు, నవీన్, మహేష్, యాదగిరి, గోపాల్ , శ్రీను, రవి, లక్ష్మి, జంగమ్మ, పుష్పమ్మ, లక్ష్మమ్మ , తదితరులు పాల్గొన్నారు.






## బీఆర్ఎస్ హయాంలోనే కార్మిక రంగం అభివృద్ధి

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **పటాన్ చెరులో మే డే వేడుకలు**

**పటాన్ చెరు,విశాలభారతి:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే కార్మిక రంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టడంతో పాటు, వేలాది పరిశ్రమలు స్థాపించి లక్షలాదిమందికి ఉద్యోగాలు అందించారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకుని.. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని అంబేడ్కర్ సర్కిల్లో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని.. బిఆర్టియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసియాలనే అతి పెద్ద పారిశ్రామిక వాడగా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని వేలాది మంది కార్మికులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. గత 10 సంవత్సరాలలో వేలాదిమంది స్థానిక కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు.. పరిశ్రమల యాజమాన్యాలతో చర్చించి మెరుగైన వేతన ఒప్పందాలను అందించామని తెలిపారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు శివశంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, నర్రా బిక్షపతి, గూడెం మధుసూదన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## సమస్యల పరిష్కా రానికి పోరాటాలే శరణ్యం

**- మేడే స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాలి**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని, మేడే స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి యాదయ్య పిలుపునిచ్చారు. 138వ మేడే దినోత్సవం సందర్భంగా తుర్కయంజాల్ చౌరస్తాలో ఆటో, భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ఎర్రజెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యాదయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. కార్పొరేట్ శక్తులు ఆస్తులు మోడీ పాలనలో పెద్ద ఎత్తున పెరిగాయి అని అన్నారు. కార్మిక దోపిడీ పెంచడం ద్వారానే దేశ ప్రజల మధ్యన పెద్ద ఎత్తున ఆర్థిక వ్యత్యాసాలు పెరిగాయని అన్నారు. కార్మికులకు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయకుండా మోడీ నీరుకార్చారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కార్మిక దోపిడిని అరికట్టాలంటే మోడీని ఓడించాలని కార్మికుల కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్, ఏఐటీయూసీ నాయకులు కాటంరాజు, కొండి గారి శివ, గువ్వలరాజు, చెక్క యాదగిరి, భాస్కర్, ఆనంద్ సుందరమ్మ,మల్లేష్, శ్రీకాంత్, విజయ శ్రీనివాస్, కృష్ణ, నారాయణ,నాగరాజు,నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీలో వలసలు

- **కేంద్రంలో వచ్చేది నరేంద్ర మోడీ ప్రభుత్వమే**
- **మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్**

**విశాలభారతి, కుత్బుల్లాపూర్** : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని మధురానగర్, బాచుపల్లి, కౌసల్య కాలనీ నుంచి టిఆర్ఎస్ నాయకులు, కాపు సంఘం నాయకులు, బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ అలాగే రచ్చ చక్రధర్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కేంద్రంలో గత తొమ్మిది సంవత్సరాల్లో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఆకర్షితులవడమే కాకుండా ప్రస్తుతం మల్కాజిగిరిలో నందు కూడా బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోసం భారతీయ జనతా పార్టీలో జాయిన్ అవ్వడం కాకుండా వారి గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు, కేంద్రంలో వచ్చేది నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అని, రాష్ట్రంలో ముఖ్యంగా మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో బిజెపి అభ్యర్థి ఈటెల గెలుపు వల్ల నియోజకవర్గం మౌలిక వసతులు ప్రజా అవసరాలు సంపద రక్షణ వంటి అంశాలు పట్ల అవగాహన ఉన్న రాజేందర్ తప్పకుండా ప్రజా హామీలను నిలబెట్టుకుని ప్రజల పొందుతారని కావున మే 13 వ తారీకు పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నరేంద్ర మోడీ ప్రభుత్వంలో మల్కాజిగిరి సీట్ ఉండాలని బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్, రచ్చ చక్రధర్ తెలిపారు.




## కార్పొరేటీకరణ విధానాలను తిప్పికొడదాం

- **కార్మిక వర్గ హక్కులను కార్పొరేట్లకు దారదత్తం**
- **8 గంటల పని విధానాన్ని పని గంటల పెంపునకు ద్వారాలు**
- **సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**

**పటాన్ చెరు,విశాలభారతి:** ప్రజాస్వామ్యానికే ప్రమాదమైన కార్పొరేటీకరణ విధానాలను తిప్పికొడదామని, కార్మిక హక్కులను కాపాడుకుందామని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బుధవారం పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ పరిశ్రమ వద్ద శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకల్లో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించి, మేడే అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చుక్కా రాములు మాట్లాడుతూ తమ ప్రాణాలను సైతం అర్పించి కార్మికవర్గం సాధించుకున్న హక్కులు ఈరోజు నిస్సిగ్గుగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా మార్చివేస్తున్నదని విమర్శించారు. మేడే చిహ్నమైన 8 గంటల పని విధానాన్ని సైతం మార్చి పని గంటల పెంపుకు ద్వారాలు తెరిచి శ్రమదోపిడీకి పాల్పడుతోందన్నారు. కార్మిక సంక్షేమమాన్ని యాజమాన్యాలకు తాకట్టుపెట్టే నాలుగు లేబర్ కోడ్స్ తేవడమే కాక మేము కార్మికుల పక్షంకాదని ఎర్రకోట సాక్షిగా దేశ ప్రధాని దేశంలో సంపద సృష్టిస్తున్నది కార్పొరేట్స్ అని ప్రకటించడం ద్వారా నిరూపించారని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తితో ఐక్య ఉద్యమాల ద్వారా త్రిప్పి కొట్టాలని, తద్వారా రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ కార్మిక సంఘం నాయకులు పి.పాండురంగా రెడ్డి, ఎమ్.మనోహర్, ఎ.వీరారావు, హెచ్. వెంకట్రావు, వి.సదాశివ రెడ్డి, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.



## ఆర్.టి.సి కార్మికుల హక్కుల పరిరక్షణకై పోరాడుదాం

- **సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్**

**మేడిపల్లి,విశాలభారతి:** సుదీర్ఘ కాలంగా ఆర్. టి.సి కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుండా అపరిష్కృతంగా ఉన్నాయని ఆర్ టి సి కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఉధృతమైన పోరాటాలు కొనసాగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ బాలమల్లేష్ పేర్కొన్నారు.బుధవారం ఉప్పల్ డిపో వద్ద జరిగిన మేడే సభలో ఎన్. బాలమల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.అయన తన ప్రసంగం కొనసాగిస్తూ ఎనిమిది గంటల పని దినాల కోసం చికాగో నగరంలో కార్మికులు రక్తతర్పణం చేసి ఎర్రజెండా ఎగురవేసి మేడే ను ఘనంగా నిర్వహించారు.మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.అదే విధంగా ఉప్పల్ బస్ డిపో లో కనీస సౌకర్యాలయిన మంచి నీటిని కల్పించాలని , కార్మికులను వేధించే డిపో మేనేజర్ చర్యలను తీవ్రంగా ఖండించారు.కార్మికులను వేధించడం మానుకోకపోతే డిపో ముందు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డీజీ సాయిలు గౌడ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జె. లక్ష్మి, మండల కార్యదర్శి రచ్చ కిషన్, సిపిఐ నాయకులు మాధవి, మహాలక్ష్మి , ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ , ఉపాధ్యక్షులు హరీష్, సోమరాజు, రమేష్, ఆర్. టి. సి నాయకులు బాలకృష్ణ, కృష్ణ, ధనుంజయ జె , వెంకన్న , సత్తెయ్య ,ఎంఎస్ నారాయణ , డి ఎన్ రెడ్డి , కాంతారావు ,టి . వి కృష్ణ , ఎమ్. శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

- **టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ ఇంచార్జి మధుయాస్కీ గౌడ్.**

**ఎల్బీనగర్ విశాలభారతి:** కార్మికుల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాస్కీ గౌడ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవంను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్లోని గాయత్రి నగర్ బ్యాంక్ కాలనీలో భావన శ్రీనివాస్ ఏర్పాటు చేసిన వేడుకలలో, వనస్థలిపురం కాంప్లెక్స్ లో పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలలో, ఆటోనగర్లో లారీ మెకానిక్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలలో మధు యాష్కి గౌడ్ పాల్గొని కార్మిక సంఘాల జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అమ్మేస్తున్నారని విమర్శించారు. 16 లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్లకు మాఫీ చేసిన మోడీ సర్కార్ కార్మికుల ప్రయోజనాలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఐదు గ్యారెంటీ ల మేనిఫెస్టోలో శ్రామిక న్యాయం ప్రత్యేకంగా ప్రస్తావించడం జరిగిందన్నారు. అందులో కార్మికులకు 25 లక్షల బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్మిక చట్టాలను రూపకల్పన చేయడం, హక్కులను కాపాడడం, వారికి అన్ని రకాల ప్రయోజనాలు కల్పించడంలో కాంగ్రెస్ ఇప్పుడు ముందుంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దుబాయి రాజు , భావన శ్రీనివాస్ , కాలనీ మాజీ అధ్యక్షురాలు సరస్వతి , మార్తమ్మ , సీపీఐ నాయకులూ గణేష్ గౌడ్ , సంధ్య , డివిజన్ మహిళా అధ్యక్షురాలు బాగ్యా , వివిధ కాలనీ సంక్షేమ సంఘల అధ్యక్షులు చిత్రాంజన్ , నందకిషోర్ , రాంబాబు గౌడ్ , సంజీవ రెడ్డి , శ్రీనివాస రెడ్డి , పాండురంగ రెడ్డి ,శ్రీశైలం,యాదగిరి గౌడ్ ,రమేష్ , లక్ష్మీపతి మరియు ఉపేందర్,మనోహర్,ఇషాక్ ,రవీందర్ గుప్తా ,ఆంజనేయులు గుప్తా,చిరుమర్తి శేఖర్ ,దయాకర్ ముదిరాజ్, ప్రశాంత్,పద్మ, శ్రీధర్ గౌడ్,వెంకటేష్ గౌడ్ ,సరస్వతి,విద్యారెడ్డి, సంతోష్ రెడ్డి , ప్రవీణ్ రెడ్డి, అరుణ ,మాధవి,స్వప్న, సత్య తదితరులు పాల్గొన్నారు .



## పిర్జాదిగూడ బిఆర్ఎస్ అధ్యక్షుడికి సన్మానం

**మేడిపల్లి,విశాలభారతి** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షులుగా బండారి రవీందర్ ఎన్నికైన సందర్భంగా వారిని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పార్టీకార్యాలయంలో అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, జంట కార్పొరేషన్ల మేయర్లు సామల బుచ్చి రెడ్డి, జక్క వెంకట్ రెడ్డిలతో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జంట మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి. ని భారీ మెజారిటీతో గెలిపించడంతో పాటు పార్టీని బలోపేతం చేయడంలో సమిష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మద్ది యుగేందర్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, చీరాల నర్సింహా,సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, లేతాకుల రఘుపతి రెడ్డి ,మీసాల కృష్ణ,జక్కా రాములు, శ్రీధర్ గౌడ్, శ్రీహరి గౌడ్, రవి, రాసాల మహేష్, సంటి శివ, బొమ్మకు విశ్వనాథ్,జావీద్ ఖాన్,ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడిగా చనాగౌని రవీందర్ గౌడ్

**ఎల్బీనగర్ విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడిగా చనాగౌని రవీందర్ గౌడ్ నియమితులయ్యారు. నియామక పత్రాలు టీపీసీసీ ప్రచార చైర్మన్ ఎల్బీనగర్ ఇంచార్జ్ మధుయాస్కి గౌడ్ చేతుల మీదగా అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని చనగౌని రవీందర్ గౌడ్ తెలిపారు. నాపై నమ్మకం ఉంచి పదవి కోసం సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు.





పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని షాపూర్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో కు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పర్యవేక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించనున్న రోడ్ షో కు సంబంధించిన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,నియోజకవర్గ ఇంఛార్జ్ హన్మంత్ రెడ్డి దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలించారు.

## ఐఐటీ, నీట్ పై ఉచిత గైడెన్స్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో : రాష్ట్రంలో పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు ప్రతిష్టాత్మక ఐఐటీ, నీట్ పరీక్షలపై ఉచిత గైడెన్స్ ను అందిస్తున్నట్లు మెటా మైండ్ అకాడమీ చైర్మన్ మనోజ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఐఐటీయన్లు, డాక్టర్లతో ప్రతిరోజు దోమలగూడలోని తమ అకాడమీలో ఈ కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కావున తెలుగు రాష్ట్రాల్లోని పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించాలని కోరారు. వివరాలకు 9090898928 లేదా 9090898902 నంబర్లకు సంప్రదించాలని మనోజ్ కుమార్ కోరారు.**



# హోం ఓటింగ్ పకడ్బందీగా చేపట్టాలి

- నియమించిన బృందాలు నిబద్ధతతో పనిచేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



**సూర్యాపేట, విశాలభారతి :** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ హోం ఓటింగ్ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హోం ఓటింగ్ నిర్వహణ బృందాలకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రియాంక, అదనపు ఎస్పీ ఎం. నాగేశ్వర రావు లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం సూచనల మేరకు 85 సంవత్సరాల వయసు పై బడిన వారికి జిల్లాలో అన్ని సెగ్మెంట్లలో హోం ఓటింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 692 మంది దరఖాస్తులు చేసుకున్నారని, 27 రూట్లు ఏర్పాటు చేశామని అలాగే రూట్లవారిగా 29 బృందాలు ఈ నెల తేదీ. 3,4 న హోం ఓటింగ్ చేపడతారని తెలిపారు. అట్టి ఓటింగ్ లో వివిధ కారణాలతో పాల్గొనక పోతే తదుపరి రెండో సారి తేదీ. 8 న చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నియమించిన బృందాలకు వాహన సదుపాయం కల్పించడం జరుగుతుందని అలాగే హోం ఓటింగ్ సమయంలో సమన్వయం, నిబద్ధతతో బృందాలు వ్యవహరించాలని సూచించారు. మే మాసం లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటున్నందున బృందాలకు గొడుగులు సమకూర్చానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ఎఫ్.డి.ఓ రూపెందర్ సింగ్, డి.ఏ.ఓ శ్రీధర్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, మాస్టర్ ట్రైనర్లు వి. రమేష్, పి. వెంకటేశ్వర్లు, సి.హెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# కార్మికుల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

- ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో
- మెదక్ పార్లమెంట్ సన్నాహక సమావేశం
- హాజరైన టీఎస్ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఎంపీ అభ్యర్థి నీలం మధు, కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు,విశాలభారతి:** కార్మికుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు.మేడేను పురస్కరించుకొని రామచంద్రపురం పరిధిలోని శ్రీ కన్వెన్షన్ హాలులో బుధవారం ఐఎన్టియుసి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొలుకూరి నరసింహారెడ్డి అధ్యక్షతన మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎస్ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఎంపీ అభ్యర్థి నీలం మధు, కాంగ్రెస్ పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక లోకాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంటదని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసి, వారికి అనుకూలంగా ఉన్నా వారికి కట్టబెట్టాలని చూస్తున్నదని ఆరోపించారు. కార్మిక చట్టాలన్నింటినీ రద్దుచేసి, కొత్త కార్మిక చట్టాలను తెచ్చి యూనియన్ పెట్టుకునే హక్కును, సమ్మె చేసే హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మరోవైపు ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేసే దిశగా మోదీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బిజెపి సర్కారు విధానాలను తిప్పి కొట్టేందుకు కార్మికుల తరఫున కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా వారికి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. వాస్తవానికి చాలావరకు కర్మాగారాలను కాంగ్రెస్ నెలకొల్పిందన్నారు. ఇందుకు ఉదాహరణ దేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ మెదక్ ఎంపీగా ప్రాతినిధ్యం వహించి ఈ ప్రాంతంలో బీహెచ్ఈఎల్, బిడీఎల్, ఇక్రిసాట్ తదితర కంపెనీలను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో కార్మికులంతా సత్తా చాటి బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఐఎన్టియుసీ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు, బీహెచ్ఈఎల్ అధ్యక్షులు రహమాన్, ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అహ్మదల్లా, రాష్ట్ర ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ (ఎద్దు మైలారం) అధ్యక్షులు రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గణేష్, వరుణ్ రెడ్డి, పాల్గొన్నారు.



# సత్యశోధక్ విద్యార్థులను సత్కరించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సిరికొండ, విశాల భారతి** విద్యార్థులు మహోన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ఉన్నత చదువులలో రాణించాలని, జీవిత లక్ష్యాలను సాధించుటకు ఇంటర్మీడియట్ విద్యనే ప్రధానమని ఆత్మవిశ్వాసంతో కృషి చేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్. ఆర్.భూపతి రెడ్డి అన్నారు. ఇటీవలే విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ GPA సాధించిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థులను అభినధించారు. 10/10 GPA సాధించిన వి . భార్గవ్ రెడ్డి, కె.దామోదర్ గౌడ్, టి. రతిష్, జి. నిత్యశ్రీ 9.8 సాధించిన జి. నిత్య, జి. వర్షిణీ, యం. వైష్ణవి, యన్. భానువ్య, పి. బ్లెస్సీ, ఆర్. సంజన, డి. నీరజ్ రాథోడ్, జి. శ్రీకాంత్ లను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్.ఆర్.భూపతి రెడ్డి విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు విద్యా ప్రమాణాలు కీలకమని, పాఠశాల స్థాయిలో ఉన్నప్పటి నుండి క్రమశిక్షణను కొనసాగిస్తూ నిరంతర సాధనతో ఇష్టంగా విద్యను అభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పోటీతత్వంతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాదించడం అభినదనీయమన్నారు.జిల్లా విద్యాధికారి ప్రశంసలు.

జిల్లా విద్యాధికారి యన్. వి. దుర్గా ప్రసాద్ ఉత్తమ GPA సాధించిన సత్యశోధక్ విద్యార్థులను తన కార్యాలయంలో ప్రశంశించారు. తదనంతరం జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ... విద్యార్థులు ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని దృఢ సంకల్పం తో నిరంతరం సాధన చేస్తే మంచి స్థాయిలో స్థిర పడతారని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో సంపూర్ణ విషయ పరిజ్ఞానము, సాంకేతిక నైపుణ్యతే విజయానికి సాధనలన్నారు.

ఈ కార్యక్రమలలో పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.నర్సయ్య, ఉపాధ్యాయులు గంగారెడ్డి, శంకర్,రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



**మోతె, విశాలభారతి:** చికాగో అమరవీరుల స్ఫూర్తి తో పాలకులు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు.బుధవారం మోతే మండల పరిధిలోని రాఘవాపురం, మోతే, సిరికొండ, రావి పహాడ్, బురకచర్ల, తుమ్మలపల్లి, గ్రామాలలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో ఎర్రజెండాలు ఎగరవేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూఅమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా కార్మికులు సాగించిన పోరాటంలో అనేకమంది కార్మికులు చనిపోయారని చనిపోయిన కార్మికుల రక్తం నుండి ఎర్ర జెండా పుట్టిందన్నారు. చికాగో అమరవీరుల పోరాట ఫలితంగా దేశవ్యాప్తంగా 18 గంటల పని విధానం రద్దయిందన్నారు. దాని మూలంగా ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం రోజుకు ఎనిమిది గంటలు పని సాధించటం జరిగిందన్నారు. కేంద్రంలో అధికారం కొచ్చినబిజెపి ప్రభుత్వంకార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూకార్మిక చట్టాలను రద్దు చేస్తుందన్నారు. కార్మికులు సంఘం పెట్టుకునే హక్కును కాలరాస్తుందన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజిస్తూ కార్మిక వ్యతిరేకవిధానాలకు పాల్పడిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తంకార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేస్తూ పేదలపై, రైతాంగంపై, కార్మిక వర్గంపై భారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. వివిధ గ్రామాలలో జరిగిన మేడే కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, కక్కిరేణి సత్యనారాయణ, చర్లపల్లి మల్లయ్య, దోసపాటి శ్రీను, సోమ గాని మల్లయ్య, వెలుగు చేగువేరా మధు, రేపాల వెంకన్న, బోడ పట్ల హుస్సేన్, కాంపాటి జానయ్య, ఎలిగే వెంకటరెడ్డి, బ్రహ్మాచారి, బాపనపల్లి నాగయ్య, సిఐటియు నాయకులు ఒగ్గు సైదులు, రంగయ్య, వెంకన్నతదితరులు పాల్గొన్నారు.




# పదేళ్లు బీజేపీ అసమర్థత పాలనకు నిదర్శనం

**నూతనకల్, విశాలభారతి:** బిజెపి పదేళ్ల పాలనలో ప్రజా, కార్మిక వర్గాన్ని విస్మరించి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా బాహాటంగా పనిచేస్తుందని, సామాన్యులకు,పేదలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో 138వ మే డే వార్షికోత్సవాల సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం( ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద, బస్టాండ్ సెంటర్ వద్ద,ఎడవల్లి,ఎల్కపల్లి,లింగంపల్లి,తాల్లసింగరం గ్రామాలలో, హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో ఏపీజీవీబీ బ్యాంకు వద్ద, గ్రోమోర్ వద్ద , మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చిల్పకుంట్ల లో ఐ ఎఫ్ టి యు జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య పాల్గొని మాట్లాడుతూ పదేళ్ల మోడీ పాలనలో ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరించారని అన్నారు. మతోన్మాద ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలపై, కార్మిక వర్గ హక్కులపై మోడీ ప్రభుత్వం దాడులు కొనసాగించదన్నారు. కార్మికుల సంక్షేమం, హక్కులకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఐఎఫ్టియు మండల అధ్యక్షులు ఎస్కే బాబ్ జాని,మండల ప్రధాన కార్యదర్శి నక్క ఎల్లయ్య, బాలకృష్ణ, శ్రీనివాస్, బుచ్చయ్య, ప్రభాకర్, గంగరాజు, సుదర్శన్, వెంకన్న, జిల్లా శ్రామిక హమాలీ, మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మూరగుండ్ల మధు, ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు పచ్చిపాల లింగయ్య, మరికంటి రమేష్ తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, జిల్లా సహాయ కార్యదర్శి మొగుళ్ళ గోపాల్, గ్రామ అధ్యక్షులు చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బొల్లం ఎల్లమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన జడ్పీటీసీ

**కురవి, విశాలభారతి:** మండలం గుండ్రాతి మడుగు గ్రామవాసి బొల్లం ఎల్లమ్మ (60) ఇటీవల మరణించగా నేడు వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కురవి మండల జడ్పిటిసి బండి వెంకటరెడ్డి వారి వెంట సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి, పత్తి వెంకన్న, పత్తి నాగేశ్వరరావు, జంగిలి శంకర్, వెంకటచారి, జక్క లింగన్న, అబ్బ గాని నాగేష్, తదితరులు పాల్గొన్నారు.




# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు

**తొర్రూరు, విశాలభారతి:** డివిజన్ కేంద్రంలోని ఏఐటీయూసీ హమాలీ యూనియన్ 138వ మే డే సందర్భంగా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు సిపిఐ అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1886 లో అమెరికా దేశంలోనీ చికాగో నగరంలోని కార్మికులు 8గంటల పని దినం కోసం పోరాడుతున్న సందర్భంలో అక్కడి ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించుట మూలంగా వందలాది మంది చనిపోయారని,వేలాదిమంది క్షతగాత్రులు కాబడ్డారని వారి రక్తపు మడుగుల నుండి పుట్టినటువంటి జెండానే ఎర్రజెండా అని అన్నారు ఈ దేశంలో 1925 లో సిపిఐ ఏర్పాటు నుండి నేటి వరకు ప్రజా, కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నదని అన్నారు గత పది సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం భజనలకే పరిమితం అవుతున్నదని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మత ఘర్షణలకే ప్రాధాన్యమిస్తున్నారని అన్నారు ప్రస్తుతం జరుగుతున్నటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఐ ఇండియా కూటమిలో భాగస్వామ్యం ఉన్నదని తెలంగాణ రాష్ట్రంలో ఇండియా కూటమి లో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల పై ఉన్నదని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఓమా బిక్షపతి మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో మేధావులు కవులు కళాకారులు నిర్వహించుకుంటున్న సమావేశంలో ఏబీవీపీ నాయకులు చేసిన దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని దాడికి పాల్పడిన వారిపై క్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల సహాయ కార్యదర్శి బందు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




# సుందరగిరిలో ఘనంగా మేడే వేడుకలు..

- జెండా ఎగరవేసిన గందె కొమురయ్య

**చిగురుమామిడి, విశాల భారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో సిపిఐ పార్టీ, మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో బుధవారం మేడే వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు చప్పులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షుడు గందె కొమురయ్య జెండా ఎత్తి ఘనంగా నిర్వహించారు. అనంతరం మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో జెండాను ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేశారు.మే డే చరిత్రను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, సిపిఐ గ్రామ కార్యదర్శి గందె కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మణ్, మాజీసింగిల్ విండో డైరెక్టర్ తాళ్లపల్లి చంద్రయ్య, గంధం రాములు, ఎనగందుల రాజు, శ్రీమూర్తి సాయి రెడ్డి, కంది శంకర్,కంది వెంకన్న, బుర్ర రాజయ్య, కక్కెర్ల సంజీవ్,బైరి శ్రీనివాస్,పుట్ట మహేష్,జేరిపోతుల మైసయ్య, గందె రాజయ్య, మావురపు సంపత్, గిరబోయిన సంపత్,నాంపెల్లి సదానందం మెడబోయిన శంకర్, జీల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# మామ కోసం కోడలు ప్రచారం

**భీమదేవరపల్లి విశాల భారతి** బీఆర్ ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా ఆయన కోడలు హర్షిని మండలంలోని వంగర,భీమదేవరపల్లి గ్రామంలో బుధవారం ప్రచారం చేశారు. మంత్రిగా వినోద్ కుమార్ చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటా వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ ఎంపిటిసి పద్మ,రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలరాం నాయక్ ను గెలిపించాలి

- జడ్పిటిసి బండి వెంకటరెడ్డి

**కురవి, విశాలభారతి:** మండలం గుండ్రాతిమడుగు గ్రామంలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ ఆదేశానుసారంగా జడ్పిటిసి బండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోరుతూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేసి బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగిలి హరి ప్రసాద్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండి అనిల్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ పత్తి వెంకన్న, మాజీ ఎస్ఎంసి చైర్మన్లు వేల్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిలో చేరిన ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు

**భీమదేవరపల్లి విశాల భారతి** భీమదేవరపల్లి మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మండలంలో గట్టి పట్టున్న బిఆర్ఎస్ నాయకులు బిజెపి, కాంగ్రెస్ లో కి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన కాంగ్రెస్ కార్నర్ రోడ్ షో మీటింగ్ లో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో కి మంత్రి పొన్నం సమక్షంలో పలువురు హస్తం తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన ఎంపిటిసి లలిత శ్రీనివాస్ వీర్లగడ్డ తండాకు చెందిన తుకారాం నాయక్ తదితరులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి మండల అధ్యక్షుడు పృథ్వీరాజ్ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సమక్షంలో కమలం తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎలక్షన్లో బండి సంజయ్ భారీ మెజార్టీతో గెలిపిస్తామని దేశానికి మరోసారి ప్రధానమంత్రి అవడం శత్రు దేశాలకు సైతం మోడీని గౌరవిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు.ఎన్నికలు జరిగే సమయంలో బిఆర్ఎస్ నుంచి బీజేపీ,కాంగ్రెస్ లోకి వలసలు మొదలవడం ఎటు దారి తీస్తోందనని మండలంలో ప్రచారం జోరుగా సాగుతోంది.



# సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

**పాలకీడు, విశాలభారతి:** మండల కేంద్రం లో జరిగిన మేడే ఉత్సవాల సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మరియు సిఐటి జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి ముషం నరసింహలు సిపిఎం సిఐటి జెండాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని ఆయన విమర్శించారు. అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికుల హక్కుల కోసం 8 గంటల పని విధానం కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు జరిపి ఎంతో మంది కార్మికులు తమ రక్తాన్ని చిందించి ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించారని ఆయన అన్నారు ప్రస్తుతం దేశంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆయన విమర్శించారు. అంతే కాకుండా రైతాంగ వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తూ కులం మతం ఆధారంగా ప్రజలను విభజించి అధికారులు కొనసాగాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆ ప్రయత్నాన్ని కార్మికులందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని కార్మికుల విజ్ఞప్తి చేశారు ఈ దేశంలో మూడోసారి బిజెపి మోడీ అధికారులకు రాకుండా కార్మికులందరూ ఐక్యంగా సిపిఎం సిపిఐ బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్ పి టి సి ముషం నరసింహ పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ గుడు గుంట్ల పాలెం ఎంపీటీసీ దొంగల వెంకటయ్య గుర్రం ధనమూర్తి మాతంగి ఏసురత్నం దిద్దకుంట్ల పురుషోత్తం దిద్దగుంట్ల కృష్ణారెడ్డి నన్నే పంగ రమేష్ ఆర్లపూడి వీరభద్రం వడ్డే సైదయ్య మాజీ సర్పంచ్ మీసాల కాశయ్య పాలకీడు మండల యువజన నాయకులు సతీష్, కొమ్ము వెంకటి,పరంగి కృష్ణ సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వేముల రామన్న,మోదాల నాగరాజు. తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ కే



**నడిగూడెం, విశాలభారతి:** వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా మాదిగలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి మాదిగల సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన గెలుపుకు మాదిగలు తీవ్రంగా కృషి చేస్తారని అన్నారు. తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మాదిగల ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఇటీవల ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ నాయకత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ మాదిగల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. పార్లమెంటు ఎన్నికలు తర్వాత మాదిగలకు సమూచిత స్థానం కల్పించి నామినేటడు , పోస్టులలో ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు. గత ప్రభుత్వాలు మాదిగలను మోసం చేసి , ఎస్సీ , ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు , మిషన్ భగీరథకు మళ్లించుకొని తన స్వార్థానికి ఉపయోగించుకున్నారని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలు బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్



**వనపర్తి విశాల భారతి:** కార్మికులు,కర్షకులు ఎదుర్కొంటోన్న సమస్యల పరిష్కారానికి కృషి చేసి, కార్మికులకు న్యాయం చేస్తానని నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. మేడే సందర్భంగా వనపర్తిలోని రాజీవ్ చౌక్ లో భవన నిర్మాణం, ఆటో, హమాలీ,ఆటో డ్రైవర్స్,స్ట్రీట్ వెండర్స్, రైతు కూలీ తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులు ఐక్యతతో ఉండాలని,తనను ఎంపీగా గెలిపిస్తే కార్మికుల సమస్యలను పార్లమెంట్ లో లేవనెత్తి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఓట్ల కోసం ఆరు గ్యారంటీల అమలు పేరుతో నిండా ముంచిన కాంగ్రెస్ ను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బిజెపిలకు కార్మిక, కర్షక లోకం సమస్యలు పట్టవని విమర్శించారు. కార్మికుల కోసం ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించి, వారి ఆరోగ్యాన్ని కాపాడేలా కృషి చేసి, నిరంతరం పర్యవేక్షించే ఆరోగ్య వ్యవస్థను ఏర్పాటు చేసేలా కృషి చేస్తానన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే ప్రజల గొంతుగా ఉండి ప్రజా సమస్యలపై పార్లమెంటులో పోరాడుతానన్నారు.

**మోదీ గ్యారంటీలతో పేదలకు ఒరిగేది ఏమీ లేదు:** మోదీ గ్యారెంటీలు వేల కోట్ల ప్రజాధనాన్ని అదానీ ,అంబానీలకు కట్టబెట్టడానికి ఉపయోగపడుతుంది తప్ప, కార్మికులు,కర్షకులకు ఒరిగేది ఏమీ లేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మోదీ పాలనలో పేదల బతుకులు ఛిద్రం అయ్యాయని అన్నారు. కేసీఆర్ హయంలో కార్మికుల పక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. వ్యవసాయ రంగంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానం ఉందన్నారు. కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో కార్మికులకు న్యాయం చేసిన పార్టీ భారాసను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎన్నికల ఇంచార్జ్ బైకని శ్రీనివాస్ యాదవ్,వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,నాగర్ కర్నూల్ పార్లమెంట్ మీడియా ఇంచార్జి అభిలాష్ రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.



# వాడ వాడలా మేడే ఉత్సవాలు

- కార్మికులందరూ ఐక్యతతో తమ హక్కులు సాధించుకోవాలి
- భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు

**నడిగూడెం, విశాలభారతి:** మండల వ్యాప్తంగా వాడ వాడలో మేడే ఉత్సవాలను కార్మికులు ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఏఐటియుసి, సిఐటియు, ఐఎన్ టి యుసి, టిఎన్ టి యు సిలు వివిధ రంగాలకు చెందిన కార్మిక నాయకులు మేడే ఉత్సవాల సందర్భంగా జండా ఆవిష్కరణ చేశారు.మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే ఉత్సవాల సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ తమ హక్కుల సాధనకు కలిసికట్టుగా ఉద్యమాలు చేసి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు లేబర్ కార్డు ప్రభుత్వం ద్వారా పొందాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మేడే కార్మిక అనుబంధ సంస్థలైన ఏఐటియుసి, సిఐటియుసి,ఐ ఎన్ టి యు సి, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు,భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్కే లతీఫ్, సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ. బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఏనుగులు వీరాంజనేయులు, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, హౌస్ వైరింగ్ కార్మిక సంఘం అధ్యక్షులు బూరుగడ్డ థామస్, పెయింటర్ అసోసియేషన్ అధ్యక్షులు నోచిన రవి, భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పసుపులేటి మల్లికార్జున్, భవన నిర్మాణ కార్మికు సంఘం మాజీ అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్,కార్మిక నాయకులు ధనయ్య, దేవరంగుల వీరయ్య, దుర్గారావు, గోపాల్, గుంజా వెంకన్న, లక్ష్మయ్య,రాము, గురువయ్య, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులకు ఎన్నికల కోడ్ వర్తించదా

- గల్లీ కో బెల్ట్ ఎనీ టైం మందు
- ఎలక్షన్ కోడ్ ఉన్నా యథేచ్ఛగా బెల్ట్ షాపుల నిర్వహణ
- మద్యం దొరికినా కేసు పెట్టకుండా వెళ్లిన ఆప్కారి శాఖ



**సైదాపూర్, విశాల భారతి** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సంగతి అందరికీ తెలిసిందే కానీ, సైదాపూర్ మండల కేంద్రంలోని శ్రీ మందాకిని,నాగేంద్ర,కనకదుర్గ ఈ మూడు వైన్ షాపుల యజమానులు యజమానులు సిండికేట్ గా మారి సంబంధిత అధికారులకు ముడుపులు ఇచ్చుకుంటూ వారి ఇష్ట రాజ్యాంగ మద్యం రేట్లు పెంచుకొని మండలంలోని 26 గ్రామలలో 170 పైగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. ముఖ్యంగా దేవాలయాల,పాఠశాలలో పక్కన బెల్ట్ షాపులు యధావిధిగా నడుస్తున్న వీటికి ఎన్నికల కోడ్ అమల్లో ఉందా లేదా అనే అనుమానం గ్రామాల్లోని ప్రజలకు కలుగుతుంది.రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న వైన్స్ షాపుల నుండి పట్టణంలోని బెల్ట్ షాపులకు ఆటో,బైకుల ద్వారా యధేచ్ఛగా మద్యం సరఫరా చేస్తూ ప్రతి గల్లీల్లో కూడా మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు.అన్ని విషయాల్లో ఎన్నికల కోడ్ ను అమలు చేస్తున్న అధికారులు మద్యం విషయంలో మీనమేషాలు లెక్కిస్తూ లోపాయికారంగా బెల్ట్ షాపు యాజమాన్యానికి సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిరంతరం నిఘా ఉన్నప్పటికీ ఆప్కారి శాఖ అధికారులు తనిఖీలు చేసిన ఇంత ఈజీగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా ఎలా అవుతుందని గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నిస్తున్నారు. ఎమ్మార్పీ ధరలకు మార్కెట్లో దొరకాల్సిన మద్యాన్ని రూ.30నుండి రూ.60 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్న ఎవరూ నోరు మెదపకుండా చోద్యం చూస్తూ ఉండిపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు అప్పుడప్పుడు చుట్టపు చూపుగా వచ్చి బెల్ట్ షాపులను తనిఖీ చేయగా సుమారు 30వెయ్యిల మద్యం దొరికిన బెల్ట్ షాప్ యేజమానులు మేము కాంగ్రెస్ కార్యకర్తలం ప్రభుత్వం మాదే అని ఎమ్మెల్యే పిఏ లతో ఫోన్ చేయించుకొగా సంబంధిత అధికారులు వదిలిపెట్టి వెళ్తున్నారనీ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్ట్స్ షాపుల దందాను అరికట్టాల్సిన ఆప్కారి పోలీసులు బెల్ట్ షాపు యాజమాన్యం ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపుల్లో బ్రాండెడ్ మద్యం తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు ఎంతైనా దొరుకుతుందని పేర్కొంటున్నారు. దీనితో అసలు ఇక్కడ ఎన్నికల కోడ్ అమలులో ఉందా లేదా అనేది అర్థం కావడం లేదని సామాన్యులు సైతం వాపోతున్నారు.



# కార్మిక శక్తి లేకుంటే ప్రపంచ శక్తి సూన్యం

- ఎస్ కె యాకూబ్

**గరిడేపల్లి, విశాలభారతి:** కార్మిక శక్తి లేకుంటే ప్రపంచ శక్తి సూన్యం అని సీఐటీయూ జిల్లా నాయకులు యస్ కె యాకూబ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో ఎమ్మెస్ భవన్ ముందు మేడే సందర్భంగా సీఐటీయూ జెండా ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లడుతూ సీఐటీయూ సంగం ద్వారా పని గంటలు కార్మికుల హక్కులు సాధించుకున్నాం అని ఇంకా మునుముందు సాదించుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక కార్మికుల హక్కులను కాల రాస్తూ కార్పొరేట్ శక్తులను ఉతం అందిస్తూ కార్మికుల శ్రమ దోపిడీని దోచుకుంటు పబ్బం గడుపుతుంది అని ఆవేదన వ్యక్తం చేసారు. రాబోయే రోజుల్లో కార్మికుల రాజ్య స్థాపన చేసి నవ సమాజ నిర్మాణం కోసం సీఐటీయూ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో యానాల సోమయ్య, దోసపాటి భిక్షం, పటాన్, మహబూబలి, గోపగాని సత్యం, గోపగాని భిక్షం, సైదులు, నర్సిరెడ్డి, రాజు, ఎం ఉమా, పద్మ, మామిడి గోపి, చారి, మల్లం వెంకన్న, బోల్లిపల్లి శ్రీనివాస్, బిక్షం, కొండ సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- ఝూన్సీ రాజేందర్ రెడ్డి


**తొర్రూరు, విశాలభారతి:** పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, 11వ వార్డు మాజీ వార్డు సభ్యులు జంజిరాల మనోహర్ తండ్రి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి పరామర్శించారు. మల్లయ్య చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుకుంటామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. మల్లయ్య మొదటినుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేశారని ఆయన సేవలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మరువదన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య , వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ నర్మాటి గజానంద్,కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, కందాడి అచ్చిరెడ్డి, కుషాల్, భాస్కర్ రెడ్డి,ముద్దసాని సురేష్, రెడ్డబోయిన రవి, సోమయ్య, వన్నాల సాగర్, జంజిరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పాస్టర్ కె సామ్యూల్ మృతి క్రైస్తవ సమాజానికి తీరని లోటు

- మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ లాజర్

**మోతె, విశాలభారతి**: మండల పరిధిలోని బురకచర్ల గ్రామంలో గత 50 సంవత్సరాలుగా తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ గా పనిచేస్తున్నటువంటి సీనియర్ దైవజనులు కొండ సామ్యూల్ మృతి క్రైస్తవ సమాజానికి గ్రామానికి సంఘానికి తీరనిలోటని మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లంజపల్లి లాజర్ అన్నారు. పాస్టర్ సామ్యూల్ అంతిమయాత్రలో అసోసియేషన్ పాస్టర్స్ తో కలిసి పాల్గొని వారి ప్రగాఢ సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దానియేల్, మోతె మండల పాస్టర్స్ అసోసియేషన్ కోఆర్డినేటర్ డి ఎలీషా, పాస్టర్ సంఘం నాయకులు, తిమోతి, మదర్, మోషే, తెలుగు బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్స్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ బాధితులకు మనోధైర్యం ఇచ్చి సేవలందించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్ర మోహన్

**వనపర్తి విశాల భారతి:** క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను మనో ధైర్యం ఇస్తూ సేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్ర మోహన్ సూచించారు. గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో గల జిల్లా పాలియేటివ్ కేంద్రం ను జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధికారి జయచంద్ర మోహన్ సందర్శించి అక్కడ రోగులతో మమైకం అవుతు అందుతున్న వైద్య సేవల గురించి అడుగుతు, సెంటర్ల ఉన్న సిబ్బందితో సమీక్ష నిర్వహించి వయెవృద్ధులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, సమయపాలన పాటించి,పేషంటలకు మంచి ఆరోగ్య అలవాట్లు గురించి అవగాహన కార్యక్రమాలు చేయాలని సూచించారు. ప్రత్యేకించి క్యాన్సర్ బారిన పడిన వ్యాధిగ్రస్తులకు మనోధైర్యం నింపుతు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాలియేటివ్ కేర్ డాక్టర్ దీపిక, ఫీజియెథెరపి డాక్టర్లు మారుతి,స్వప్న మరియు కో ఆర్డినేటర్ మహేశ్వర చారి మరియు సాఫ్ట్ పాల్గొన్నరు

# బిజెపితోనే దేశ అభివృద్ధి



**చిట్యాల, విశాలభారతి:** బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ చిట్యాల మున్సిపాలిటీ 98వ బూతు లో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు 98వ బూత్ కోఆర్డినేటర్ మాస శ్రీనివాస్ భూత్ అధ్యక్షులు బానుక ఉదయ్ సేన బిజెపి సీనియర్ నాయకులు కన్నెబోయిన మహాలింగం గుండాల నరేష్ గౌడ్ గుజ్జ రాజేష్ బన్నీ తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 10 సం.లలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని కేంద్రంలో మోడీని బువనగిరిలో బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వుకు ఓటేసి గెలిపించాలని కోరారు.



# ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్న బీజేపీ

* సిపిఎం రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

**నూతనకల్, విశాలభారతి:** చికాగో అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం మే డే సందర్భంగా నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామంలో సిపిఎం పార్టీ జెండాను ఎగురవేశారు. కేంద్రంలో అధికారం కొచ్చినబిజెపి ప్రభుత్వంకార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూకార్మిక చట్టాలనురద్దు చేస్తుందన్నారు. కార్మికులు సంఘం పెట్టుకునే హక్కును కాలరాస్తుందన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజిస్తూ కార్మిక వ్యతిరేకవిధానాలకు పాల్పడిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తంకార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేస్తూ పేదలపై, రైతాంగంపై, కార్మిక వర్గంపై భారం మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల రజిత ,మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, మండల నాయకులు బొజ్జ శీను, తొట్ల లింగయ్య ,అంజేపెల్లి లక్ష్మయ్య, తొట్ల అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

- మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య పిలుపు

**అశ్వాపురం, విశాలభారతి :** బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలనీ అశ్వాపురం మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం నాడు మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య అధ్యక్షతన అఖిల పక్ష పార్టీల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ ఈ నెల 13 వ తేదీ జరగబోవు పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్ ని గెలిపించే ఆవశ్యకతను తెలుపుతూ ఈ ఎన్నికలలో బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు అశ్వాపురం మండల నాయకులు కృషి చెయ్యాలని అన్నారు. అదేవిధంగా గురువారం ఉదయం 10 గంటలకు జరుగు సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లాకు ఆప్షన్స్ సభ్యులు ఎండి షరీఫుద్దీన్, గొల్లగూడెం ఎంపీటీసీ ఏనిక రవి, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, బచ్చు వెంకటరమణ,ఓరుగంటి రమేష్ బాబు, లంకెమళ్ళ కొండలరావు, చెంచల రాము, రాయపూడి రాజేష్, గొల్లపల్లి నరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బాను తొలగించండి..

**వనపర్తి విశాల భారతి :** జిల్లా కేంద్రంలోని లింగారెడ్డి కుంట, లలిత కళాతోరణం ఆవరణంలో మున్సిపల్ కౌన్సిల్ తీర్మానంతో ఏర్పాటు చేసిన డబ్బాలు కాకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బాలను తొలగించాలని రాజీవ్ ఆటో డ్రైవర్స్ నాయకులు బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలు తెలుపుతూ గతంలో ఆటో యూనియన్ కోసం ఏర్పాటు చేసిన స్థలాన్ని ఓ వ్యక్తి దర్జాగా అక్రమంగా డబ్బును ఏర్పాటు చేసుకొని కిరాయిలతో నడిపించుకుంటున్నారని ఆరోపించారు. ఇట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మేఘ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, ఆయన సానుకూలంగా స్పందిస్తూ వెంటనే మున్సిపల్ చైర్మన్ కలవాలని సూచించారని తెలియజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో అజ్జు, హుస్సేన్, ఖాదర్ పాషా పలువురు ఉన్నారు.



## కాంగ్రెస్ గ్యారెంటీల గారడీతో ప్రజలు మోసపోయారు

- ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు
- ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

**వనపర్తి విశాల భారతి:**కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల గారడీతో ప్రజలు మోసపోయి, కేసీఆర్ సంక్షేమ పాలన దూరం చేసుకున్నామని ఆవేదన చెందుతున్నారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారాస అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు . వనపర్తి పట్టణంలోని ఎకో పార్కులో బుధవారం మార్నింగ్ వాక్ లో వాకర్స్ తో మాట్లాడి అనంతరం మీడియాతో మాట్లాడారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రజలు ఎంపీగా తనను గెలిపిస్తే ఆరు నెలల్లోనే ఈ ప్రాంతాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. కృష్ణ , తుంగభద్ర నదుల మధ్య ఉన్న నడిగడ్డ ప్రాంతాన్ని అగ్రికల్చర్ హబ్, వనపర్తి, నాగర్ కర్నూల్ ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ హబ్ లుగా తయారు చేసి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. నల్లమలలో యురేనియం తవ్వకాలు చేపడితే పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, తక్షణమే కేంద్రం యురేనియం తవ్వకాలను నిలిపివేయాలన్నారు. నల్లమలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేలా కృషి చేస్తామన్నారు. ఆయనతోపాటు మార్నింగ్ వాక్ లో మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,నాగర్ కర్నూల్ పార్లమెంట్ మీడియా ఇంచార్జి అభిలాష్ రావు, స్థానిక భారాస నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి

- కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తున్న బిజెపిని ఓడిద్దాం



**చిట్యాల విశాలభారతి:** పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను విస్మరిస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల కేంద్రం, వెలిమినేడు గుండ్రంపల్లి, ఏపూరు, పేరేపల్లి ఉరుమడ్ల, పిట్టంపల్లి, గ్రామాల లో సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రజెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ పాలక పక్షాలు కార్మిక హక్కులను కాలవాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు 8 గంటల పని విధానం కాకుండా 12 గంటల పని విధానాన్ని తీసుకరావడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసిందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్ లను పెట్టుబడి వర్గాల ప్రయోజనం కోసం తీసుకొచ్చిందని విమర్శించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య మాట్లాడుతూ పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు పెంచిన కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేద ప్రజలపై అధిక భారాలు మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు కార్మిక రైతు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన వారికే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు జాతీయ రహదారి పై సిఐటియు ఆధ్వర్యంలో మేడే ర్యాలీ నిర్వహించారు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వద్ద జిట్ట నగేష్, మేకల లింగయ్య స్మారక భవనం వద్ద అవిశెట్టి శంకరయ్య, రైస్ మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ వద్ద ఇయాల మారయ్య లారీ డ్రైవర్స్ యూనియన్ వద్ద ఎండి అజీజ్ అమాలి కార్మిక సంఘం వద్ద మోటే కృష్ణయ్య ఐడియల్ వర్కర్స్ యూనియన్ వద్ద నాగయ్య క్లాత్ అండ్ రెడిమేడ్స్ వర్కర్స్ యూనియన్ వద్ద అఫ్జల్ భవన నిర్మాణ కార్మిక సంఘం వద్ద స్వామి కనకదుర్గ సెంటర్ వద్ద షీలా రాజయ్య ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ దగ్గర బరాల స్వామి, కూరగాయల హమాలీ వర్కర్స్ యూనియన్ వద్ద దూడల యాదయ్యలు సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆరూరి శ్రీను, వివిధ ప్రజాసంఘాల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, కడకంచి నరసింహ, ఏనుగు వెంకట్ రెడ్డి ,పాల లక్ష్మయ్య, జడల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన పల్లపు బుద్ధుడు

**నకిరేకల్, విశాలభారతి**: తెలంగాణ ఉద్యమకారుడు పల్లపు బుద్ధుడు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, మదర్ డైరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉరుమడ్ల మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, జన్నపాల శ్రీను,నడింపల్లి గోపాల్, రూపని యాదయ్య , పాకాల దినేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## మానుకోట సభకు తరలిన బీఆర్ ఎస్ కార్యకర్తలు

**మరిపెడ, విశాలభారతి:** బీఆర్ ఎస్ అధినేత కేసిఆర్ సభ కు తరలిన13వ వార్డు పార్టీ శ్రేణులు జిల్లా కేంద్రంలో బీ ఆర్ యస్ పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ మాలోతు కవిత గెలుపు కోసం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు మున్సిపల్ కేంద్రంలో 13వ వార్డు లో వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి నాయకత్వంలో పలువురు క్రియాశీల కార్యకర్తలు బహిరంగ సభ కు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడారు. కవిత మ్మ ను మరోసారి గెలిపించి తీ రాలన్నరు. ఆయన వెంట గంట్ల శ్రీని వాస్ రెడ్డి, ముడిరెడ్డి రంగారెడ్డి, గంట్ల శ్రీని వాస్ రెడ్డి, చింతల వెంకేశ్వర్లు, రమేష్ రెడ్డి, ముదిరేడ్డి శ్రీనివాస్ రెడ్డి, మదు, ప్రభాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, కృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన మేడే ఉత్సవాలు



**పాలకీడు, విశాలభారతి:** మండల కేంద్రం లోని భవానీపురం లోని డెక్కన్ సిమెంట్స్ ఫ్యాక్టరీ లో మేడే ఉత్సవాలు బి ఆర్ ఎస్ కె వి మండల అధ్యక్షులు కత్తి దానయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కత్తి దానయ్య జెండా ఎగరవేసి తదనంతరం మేడే గురించి మాట్లాడుతూ మేడే ఒక చారితాత్మక చైతన్య దినోత్సవం చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును అందించారు.ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులుంటాయి. ఈ చాకిరీ మేం చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి (రెస్టు), ఇంకా ఎనిమిది గంటలు రిక్రీయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారు. ఇది పారిశ్రామిక యుగం ఏర్పడిన తర్వాత కలిగిన మార్పు.రెండో ప్రపంచ యుద్ధం తరవాత యూరొపియన్ దేశాల్లో మే1ని సెలవు దినంగా పాటించడం మొదలుపెట్టారు. అనంతరం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజునే అమల్లోకి రావడం మొదలయ్యాయి అని చెప్పారు. కార్యక్రమంలో డెక్కన్ సిమెంట్స్ ఫ్యాక్టరీ కార్మిక సంఘ నాయకులు కత్తి దానయ్య,బి. ఏలీయా, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, వీరనారాయణ, కాటాంరాజు, పగిడిమర్రి ప్రకాశం, ఇంకా కార్మిక సోదరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**దేవరుప్పుల, విశాలభారతి**: చిన్నమదూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆద్వర్యంలో మండల కేంద్రంలోని అక్షర గార్డెన్ లో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే యశస్విని ఈ సందర్బంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు ఉప్పుల సురేష్,కాసారపు ధర్మారెడ్డి,ఓడపెల్లి రవి,బీసీసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్,ఎస్సిసెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు,రెడ్డి రాజుల రమేష్, బోనగిరి యాకస్వామి, తోటకూరి పాండుకృష్ణ,పులిగిల్ల వెంకన్న,రెడ్డి రాజుల యాకన్న,మాలతీ,సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- మేడే సందర్భంగా ఏఐటియుసి కార్మికులకు ఆరోగ్య పరీక్షలు



**మరిపెడ, విశాలభారతి:** ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో సిపిఐ జిల్లా సమతి సభ్యులు డాక్టర్ అబ్దుల్ రోషీద్ ఏఐటియుసి కార్మికులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, నిత్యం పనులలో బిజీగా ఉండే కార్మికులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఎలాంటి రుగ్మతలు దరిచేరకుండా చూసుకోవాలన్నారు. పనితో పాటు ఆరోగ్యపై కార్మికులు శ్రద్ధ వహించి నెల ఒక్కసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియు గౌరవ అధ్యక్షులు పానుగోతు రాంలాల్, పిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, ఏఐటియుసి మండల కార్యదర్శి నారాయణ, సిపిఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన అధ్యక్షులుగా కాశబోయిన నగేష్

**దేవరుప్పుల, విశాలభారతి:** మండలంలోని కడవెండి గ్రామంలో బుధవారం భవన నిర్మాణ కార్మిక సంఘం కడవెండి గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులు గా కాశబోయిన నగేష్, ప్రధాన కార్యదర్శి గా భాషిపాక మహేష్, ఉపాధ్యక్షులు గా బాషిపాక యాదగిరి, కోశాధికారి గా మహ్మద్ యాకూబ్ పాషా, కార్యవర్గ సభ్యులు గా పడమటింటి బిక్షపతి, గువ్వల సోమయ్య, గండి యాదగిరి, తాళ్లపల్లి కొండయ్య, బెజగం సురేష్, బాషిపాక సోమయ్య, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కాశబోయిన నగేష్ మాట్లాడుతూ కార్మికులకు కావలసిన నిధులు వారికి రావలసిన హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాలను రద్దు చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. దీనిపై కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చిన ముందు నిలబడి ఆ సమస్యలు పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన కార్మిక సోదరులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.



## ప్రజల మనిషి ఎలిమినేటి మాధవరెడ్డి

**చౌటుప్పల్, విశాలభారతి**: పట్టణ కేంద్రంలోని మాజీ మంత్రివర్యులు స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి గారి 75 వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఎలిమినేటి మాధవరెడ్డి గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెక్కలి ఐలయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ హాయ్ రెడ్డి గారి హయాంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందినవి అన్ని వర్గాల ప్రజలను నాయకులను కలుపుకొని పోయే మహోన్నత వ్యక్తి మంత్రి పదవులకే వన్నెతెచ్చిన మహా నాయకుడు మాధవ రెడ్డి గారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి వర్గాల వెంకటేష్ సీనియర్ నాయకులు పర్వతాలు యాదవ్ ఉపాధ్యక్షులు మారగోని అశోక్ గౌడ్ ఎడ్ల రామ్ రెడ్డి, బొమ్మిడి మల్లారెడ్డి, సుంకర జంగయ్య, గుమ్మడి లింగారెడ్డి, గోవింద చారి, తడక కోటేశ్వర్, ఆట వెంకటేశం ,నూనె వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



## అబ్బాయి పాలెంలో ఘనంగా మే డే ఉత్సవాలు

- నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అలవాల వీరయ్య

**మరిపెడ, విశాలభారతి:** నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని కార్మిక హక్కులను కాలరాస్తుందని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మతతత్వ బిజెపిని గద్దె దించాలని సిపిఎం మహబూబాద్ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కామ్రేడ్ అల్వాల వీరయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సంబరాలను పురస్కరించుకొని అబ్బాయపాలెం గ్రామంలో బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో 138వ మేడే సంబరాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జెండాను గ్రామ అధ్యక్షులు జినక సైదులు ఎగరవేయగా, సిపిఎం ఎర్రజెండాను సీనియర్ సిపిఎం నేత నందిపాటి వెంకన్న ఎగరవేశారు. అనంతరం జరిగిన సభలో అల్వాల వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని ఆరోపించారు. దేశ సంపదను పెట్టుబడిదారులకు కార్పొరేట్ దారులకు తాకట్టు పెట్టే విధంగా చేస్తున్నారని, ధ్వజమెత్తారు. 18 86 చికాకు నగరంలో 18 గంటలు పనిగంటలు తగ్గించాలని కార్మిక మెరుపు సమ్మెలో జరిగిన విరోచిత పోరాటంలో వేలాదిమంది కార్మికులు నేలకొరిగారని వారి అమరస్ఫూర్తితో ఏర్పడిన ఎర్రజెండా కార్మికులకు కర్షకులకు కష్టజీవులకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఎర్ర జెండా తోనే కార్మిక హక్కులు సాధించుకుంటామని అలవాల వీరయ్య స్పష్టం చేశారు. ఈ నేపద్యంలో ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి భారత ప్రజాస్వామ్య లౌకిక తత్వాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుండి వీరన్న, సిఐటియు జిల్లా నాయకులు నందిపాటి వెంకన్న, మండల నాయకులు బాణాల రాజన్న, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, సెక్టార్ నాయకురాలు విజయలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రిని కలిసిన కల్వకుర్తి బిజెపి నాయకులు

**కల్వకుర్తి విశాల భారతి** పార్లమెంటు ఎన్నికల దృశ్య నాగర్కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జిగా నియమితులైన తమిళనాడుకు చెందిన కేంద్ర సమాచార పశుసంవర్ధక శాఖ మంత్రి మురుగన్ ను బుధవారం కల్వకుర్తి నాయకులు ఆమనగల్లు పట్టణంలో జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్లు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ గడ్డపై బిజెపి జెండా ఎగరేయాలని సూచించినట్లు తెలిపారు. మంత్రిని సన్మానించిన వారిలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మోగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు బోడ నరసింహ తదితరులు ఉన్నారు.



## ఎన్నికల ప్రచార సభ స్థలం పరిశీలన

**మోతె, విశాలభారతి:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభ ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంలో సభా స్థలం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ యం పి అభ్యర్థి కుందూరు రఘు వీర్ రెడ్డి రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర మాజీ మంత్రి కుందూరు జానరెడ్డి కోదాడ శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రచార సభలో పాల్గొంటారని మండల పరిధిలోని ప్రతి గ్రామానికి చెందిన ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రచార సభలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో జడ్పీ టిసి పందిళ్ళ పల్లి పుల్లారావు మండల సీనియర్ నాయకులు సామ చిన్న వెంకట్ రెడ్డి సామ రామిరెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న హనుమ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో మెరిసిన విద్యార్థులు



**ధర్పల్లి విశాల భారతి,:**మంగళవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో ధర్పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిరాణి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతిలో విద్యార్థులు పై చేయి సాధించారు. 8.3 జిపిఏ తో మహావిష్ ఫిర్దోస్, బొడ్డు భబిత,నితిన్ మొదటి స్థానంలో నిలిచారు అలాగే శ్రీలేఖ 8.2, జిపిఏ తో రెండో స్థానంలో నిలిచింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుల బృందం అభినందించారు.



## సోమారంలో కార్మిక దినోత్సవం జరుపుకున్న హమాలి సంఘం

**సైదాపూర్, విశాల భారతి** మండలంలోని సోమారంలో హమాలి సంఘం ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కచ్చు శ్రీనివాస్ మాట్లాడుతూ చాలా దేశాల్లో మే డేని సెలవు దినంగా పాటిస్తారు. ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేమన్నారు. కానీ 1886లో షికాగోలోని హే మార్కెట్ లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని, కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి నినదిస్తూ 1886, మే1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారనీ, దానికి మద్దతుగా నాలుగు రోజుల తరవాత షికాగోలోని హే మార్కెట్ లో చాలామంది ప్రదర్శన నిర్వహించారన్నారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారన్నారు. ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటుచేసుకున్నాయనీ 1890, మే 1న బ్రిటన్‌లోని హైడ్ పార్క్‌లో చేపట్టిన ప్రదర్శనకు దాదాపు 3 లక్షల మంది కార్మికులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీఈవో మల్లారెడ్డి,డైరెక్టర్ గడ్డం అబ్బయ,పిపిసి సెంటర్ ఇన్చార్జి రాజబాబు,దాసారపు సదానందం తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఢీ ఒకరు మృతి

■ కార్మిక దినోత్సవం నాడే విషాదం

**ఆర్మూర్, విశాల భారతి** నిజామాబాద్ జిల్లాలోని నందిపేట్ మండలంలో మాయాపూర్ గ్రామానికి చెందిన మేకల సాయన్న (45) గ్రామీణ ఉపాధి హామీ పనులు ముగించుకొని తిరిగి వస్తుండగా బస్సు ఢీకొని మృతి చెందినట్లు స్థానిక ఎస్సై జి రాహుల్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం బుధవారం ఉదయం గ్రామీణ ఉపాధి హామీ పనులకు వెళ్లి పనులు ముగించుకున్న అనంతరం ఇంటికి వస్తుండగా బాద్గుణగ్రామం నుండి ఆర్మూర్ కు వెళ్లే బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల అతి వేగంగా అజాగ్రత్తగా నడపడంతో మృతుని తలపై నుండి బస్సు టైర్లు వెళ్లాయి. సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కార్మిక దినోత్సవం నాడు మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



**ఇరుకైన రోడ్డు వలన ప్రమాదాలు:**
నందిపేట్ నుండి బాద్గుణ గ్రామానికి వెళ్లే రోడ్డు అధిక మూల మలుపులు, ఇరుకుగా ఉండడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నవి. ప్రమాదాలకు గురైన వారు మృతి చెందారు. సంబంధిత అధికారులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు మార్గాన్ని చూపించే సూచికలు, మూలమలుపు లేకుండా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు సుందరయ్య

**వనపర్తి విశాల భారతి :** వనపర్తి జిల్లా కేంద్రంలోని కమ్యూనిస్టు గాంధీ ప్రజల మనిషి పుచ్చలపల్లి సుందరయ్య 111 జయంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ.. కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటాలవీరుడు, స్వాతంత్ర సమర యోధుడు అని అన్నారు. కమ్యూనిస్టు గాంధీగాను పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు అని అన్నారు. పార్లమెంటు సభ్యునిగ, ఎమ్మెల్యే గా పనిచేసినారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజుగిరి రాజా చారి, కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయ కంటి నరసింహ శర్మ, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధ నాగరాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు గంధం గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.




## కార్మికుల శ్రమదోపిడికి విదేశీ కంపెనీలకు మోదీ ఆహ్వానం

**వనపర్తి విశాల భారతి:**అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని కర్రమ్మ గుడి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మాతా శిశు సంక్షేమ హాస్పిటల్, ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఇందిరా పార్క్ అంబేద్కర్ చౌక్ సీపీఐ పార్టీ కార్యాలయం నందు జెండా ఆవిష్కరణలు నిర్వహించడం జరిగింది. అనంతరం అంబేద్కర్ చౌక్ నందు సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ప్రముఖ కవి వామపక్షవాది జనజ్వాల, స్వేచ్ఛ చేసి రాష్ట్ర కోకన్వీనర్ బొల్లి ఆదాం రాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళావతమ్మలు పాల్గొని వారు మాట్లాడుతూ.. కార్మిక చట్టాలను నాలుకోడులుగా విడదీసి నిర్వీర్యం చేసి కార్మికుల శ్రమను కారు చౌకగా దోచుకునేందుకు విదేశీ కంపెనీలకు నరేంద్ర మోడీ ఆహ్వానం పలుకుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయరాములు విమర్శించారు. కవి జనజ్వల మాట్లాడుతూ.. మేడే స్ఫూర్తితో వామపక్షవాతలంతా ఒకే తాటిపై నిలబడి ఈ దేశానికి అతి ప్రమాదకరమైన మతోన్మాదం. మనువాదంకి వ్యతిరేకంగా సంఘటితంగా పోరాటం చేయాలని వారు ఆకాంక్షించారు. స్వదేశీ విధానం తమదని చెబుతున్న బిజెపి ప్రభుత్వం విదేశీ కంపెనీలకు ఎందుకు రెడ్ కార్పెట్ పరుస్తుందని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మోష ప్రశ్నించారు. మెడికల్ ఎంప్లాయిస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ... కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ టౌన్ కార్యదర్శి రమేష్, సిపిఐ నాయకులు కురుమయ్య, కొండన్న, చిన్న కురుమయ్య, రాంబాబు, మద్దిలేటి వెంకటేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల చట్టాలకు ఉరి తాళ్ళు పేలుతున్న మోదీ సర్కార్

**వనపర్తి విశాల భారతి:**ఏఐటీయూసీ మెడికల్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా 138వ ఉత్సవాలను ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మాత శిశు విభాగాల కేంద్రాలలో ఏఐటీయూసీ జండా ఆవిష్కరణ కేక్ కటింగ్ మిఠాయిల పంపిణీ చేశారు . మేడే పండుగ సందర్భంగా ఆసుపత్రి కార్మికులకు ఏఐటీయూసీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అశేష త్యాగాలు చేసే సాధించుకున్న కార్మిక చట్టాలకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉరితాళ్ళు పేనుతున్నదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి సురేష్ ఆరోపించారు. 138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ల ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ ఆరోగ్యం కేంద్రం, ప్రభుత్వ మెడికల్ కళాశాల సెంటర్స్ లో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రామ్ రెడ్డి, శ్రీనివాస్, సురేష్ నేతృత్వంలో ఏఐటీయూసీ జెండాలు ఆవిష్కరించి కేకు కటింగ్ చేసి మిఠాయిలు




పంచుకొని సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్మిక ఉద్యమంలో వీరమరణం పొందిన కార్మిక అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిజిహెచ్ లో శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు ఏఐటీయూసీ నేతలు రుచికరమైన అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసి నేత సురేష్ మాట్లాడుతూ.. మేడే ఉద్యమ స్ఫూర్తితో ఉద్యోగ కార్మిక హక్కుల సాధనకై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. కార్మికులు ఆనాడు ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి సాధిస్తే నేటి కేంద్ర ప్రభుత్వం మరోసారి 12 గంటలకు పని విధానాన్ని పెంచే కుట్రలకు తెరలేపుతుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు శ్రీనివాస్ రామ్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, రమేష్ ఆసుపత్రి మెడికల్ కళాశాల బ్రాంచ్ నేతలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ యూనిట్లు సిద్ధం

**వనపర్తి విశాల భారతి:**నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో 19 మంది అభ్యర్థులు పోటీలో నిలిచిన వారికోసం అదనపు బ్యాలెట్ యూనిట్లు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఈ.వి.యం గోదాములో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జరుగుచున్న ఈ వి.యం ల మొదటి స్థాయి తనిఖీ(ఎఫ్ ఎల్ సీ) కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున ప్రతి పోలింగ్ స్టేషన్ లో రెండేసి బ్యాలెట్ యూనిట్లు పెట్టవలసి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అదనంగా అవసరమైన బ్యాలెట్ యూనిట్లకు ఎఫ్.ఎల్ సి చేసి సిద్ధం చేసుకోవడం జరుగుతుందన్నారు.

ఎఫ్.ఎల్.సి సందర్భంగా ఎన్నికల నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఎంసీసీ నోడల్ అధికారి ఆర్డీవో పద్మావతి, సి



.సెక్షన్ సుపరిండెంట్ రమేష్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు భాజపా ప్రతినిధి కుమార స్వామి, టీడీపీ ప్రతినిధి శంకర్, కాంగ్రెస్ ప్రతినిధి త్రినాథ్, సీపీఎం ప్రతినిధి పరమేశ్వర చారి, తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ సభను విజయవంతం చేయండి

■ **యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడిదల రాము**

**కల్వకుర్తి విశాల భారతి** ఈ నెల 5 న కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా ఎర్రవల్లి చౌరస్తా దగ్గరలో నిర్వహించబోయే కాంగ్రెస్ పార్టీ సభని పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడిదల రాము అన్నారు. కల్వకుర్తి పట్టణంలో బుధవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొడిదల రాము మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు కోసం 5 ఏళ్ళు యూత్ కాంగ్రెస్ నాయకులు నిర్విరామంగా పోరాటం చేసామని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల కోసం కూడా బూత్ స్థాయిలో యువజన కాంగ్రెస్ కార్యాచరణ మొదలు పెట్టామని నాగర్ కర్నూల్ పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండా ఎగరడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఎర్రవల్లి సభలో రాహుల్ గాంధీతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, AICC పెద్దలు, మంత్రులు, రాష్ట్ర నాయకులు పాల్గొనను న్నారని ప్రతి ఒక్క బూత్ స్థాయి యూత్ కాంగ్రెస్ నాయకులు ఖచ్చితంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు వెల్టూరి రేణయ్య, నాని గౌడ్, కల్వకుర్తి తాలుకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## చేతి గుర్తుకు ఓటేసి జీవన్ రెడ్డిని గెలిపించండి

■ **ఉపాధి హామీ కూలీల ఓటర్లకు అభ్యర్థన**

**ఆర్మూర్, విశాల భారతి.** నందిపేట్ మండలంలోని, మాయాపూర్, ఉమ్మెడా, బజార్ కొత్తూరు గ్రామాలలో ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి గెలుపుకోసం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ ఆధ్వర్యంలో బుధవారం ఉపాది హామీ కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీకి మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో చేతు గుర్తుకు ఓటు వేసి జీవన్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్టాన్ని ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుందాం.. రాష్టంలో సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు విడతల వారీగా నెరవేరుస్తున్నారు కావున మీకు గ్రామాలలో ఏ సమస్యలు ఉన్నా ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఉన్నారు కావున అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి ఓటు వెయ్యాలని జీవన్ రెడ్డి ని గెలిపించాలని కోరుచున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పెంట ఇంద్రుడు, మాజీ ఎంపీటీసీదూడ వెంకటేష్, మీసాల లక్ష్మీనారాయణ, మన్సూర్ భూమేష్,మోర్తాడ్ ముత్యం, కొత్తూరు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి ఉత్తీర్ణురాలకు సన్మానం

**- పైడిమర్రి యశశ్వి ని సన్మానించిన ఆర్యవైశ్య సంఘం**

**గరిడేపల్లి, విశాలభారతి:** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పది పాయింట్లు ఉత్తీర్ణురాలైన గరిడేపల్లి మండల టాపర్ పైడిమర్రి యశస్వి ని బుధవారం రోజు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి అంజయ్య, పోలిశెట్టి వరప్రసాద్, పోలిశెట్టి వీరప్రసాద్, గిల్లి సతీష్, గోరంట్ల సురేష్, పబ్బతి సురేష్, శ్రీరంగం ప్రసాద్, ఇలేంద్ర సురేష్, తాడిశెట్టి రాజశేఖర్, రమ్య తదితరులు పాల్గొన్నారు.




## కార్మికుల చట్టాలకు ఉరి తాళ్ళు పేలుతున్న మోదీ సర్కార్

**వనపర్తి విశాల భారతి:**ఏఐటీయూసీ మెడికల్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా 138వ ఉత్సవాలను ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మాత శిశు విభాగాల కేంద్రాలలో ఏఐటీయూసీ జండా ఆవిష్కరణ కేక్ కటింగ్ మిఠాయిల పంపిణీ చేశారు . మేడే పండుగ సందర్భంగా ఆసుపత్రి కార్మికులకు ఏఐటీయూసీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అశేష త్యాగాలు చేసే సాధించుకున్న కార్మిక చట్టాలకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉరితాళ్ళు పేనుతున్నదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి సురేష్ ఆరోపించారు. 138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ల ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ ఆరోగ్యం కేంద్రం, ప్రభుత్వ మెడికల్ కళాశాల సెంటర్స్ లో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రామ్ రెడ్డి, శ్రీనివాస్, సురేష్ నేతృత్వంలో ఏఐటీయూసీ జెండాలు ఆవిష్కరించి కేకు కటింగ్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్మిక ఉద్యమంలో వీరమరణం పొందిన కార్మిక అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిజిహెచ్ లో శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు ఏఐటీయూసీ నేతలు రుచికరమైన అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసి నేత సురేష్ మాట్లాడుతూ.. మేడే ఉద్యమ స్ఫూర్తితో ఉద్యోగ కార్మిక హక్కుల సాధనకై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. కార్మికులు ఆనాడు ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి సాధిస్తే నేటి కేంద్ర ప్రభుత్వం మరోసారి 12 గంటలకు పని విధానాన్ని పెంచే కుట్రలకు తెరలేపుతుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు శ్రీనివాస్ రామ్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, రమేష్ ఆసుపత్రి మెడికల్ కళాశాల బ్రాంచ్ నేతలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

**వనపర్తి విశాల భారతి:**జూన్ 9వ తేదీన నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కోసం పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలో టీఎస్ పీఎస్సీ గ్రూప్ 1 నిర్వహణ కోసం ఏర్పాటు చేయనున్న పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. మర్రికుంటలోని గిరిజన సంక్షేమ పాఠశాల, చాణక్య హై స్కూల్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించారు. గ్రూప్ 1 పరీక్ష నిర్వహించడం కోసం ఆయా పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలపై అక్కడి అధికారులతో ఆరా తీశారు. సీసీ కెమెరాలు, కంప్యూటర్లు, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్లు వంటి అన్ని కనీస సౌకర్యాలపై ఉండాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ గోవర్ధన్, బాలికల పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి, చీఫ్ సూపరింటెండెంట్ నరేందర్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా లక్ష్మారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**కల్వకుర్తి, విశాల భారతి** లయన్స్ క్లబ్ 39వ అధ్యక్షునిగా 2024 2025 సంవత్సరానికి గాను పసుల లక్ష్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు లయన్స్ క్లబ్ పిఆర్వో పాషా తెలిపారు. లయన్స్ క్లబ్ పితామహులు ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ జి. చెన్నకిషన్ రెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ మల్టిపుల్ చైర్మన్ ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా లీడర్ సందడి నరేందర్ రెడ్డి, మాజీ గవర్నర్ జే. రమేష్ బాబు, రామ్ రెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రి చైర్మన్ డా, వి. దామోదర్ రెడ్డి లయన్ సీనియర్ సభ్యులు ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పిఆర్ఓ పాషా తెలిపారు. కార్యదర్శిగా దోనాదుల మహేష్, కోశాధికారిగా గుజ్జరి నరసింహ, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గా కే. గోవర్ధన్ రెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ గా ఎం. రామ్ రెడ్డి, మూడవ వైస్ ప్రెసిడెంట్ గా పి. వెంకట్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఎంగలి బాలకృష్ణ, పిఆర్ఓ గా పాషా, టేమర్ గా బండేలా రామచంద్ర రెడ్డి, టైల్ ట్విస్టర్ గా డి. మోహన్ రెడ్డి, లయన్స్ ముఖ్య సలహాదారులుగా యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, సంపత్ కుమార్, ఎం. చంద్రశేఖర్, కరుణాకర్ రెడ్డి, ఏం. అంజయ్య, సునంద, వి. బిక్షపతి, కే. సత్యం, కే. చంద్రకాంత్ రెడ్డి, జి. రవికుమార్, టి. సురేందర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన లయన్స్ అధ్యక్ష కార్యదర్శులను కోశాధికారిని లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఘనంగా సత్కరించారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన పసుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి లయన్స్ క్లబ్ బాధ్యతలు తమకు అప్పగించినందుకు లయన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ సభ్యుల సహకారంతో లయన్ సేవలను విస్తృత పరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డా, శ్రీనివాస్ రెడ్డి, పి. జనార్దన్ రెడ్డి, జూలూరు రమేష్, మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# కంటోన్మెంట్ లో భారీ చేరికల పర్వం

**విశాలభారతి,కంటోన్మెంట్ :** కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులైన నాయకులు హస్తం గూటికి చేరారు. కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి వెల్ కం తెలిపారు.కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వార్డు3 లో అంబేద్కర్ హర్ట్స్ లోని బిఆర్ఎస్ నాయకులు, ఈ రోజు పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై కంటోన్మెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అశోక్, అతని అనుచరులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరారు. కొమురయ్య, మల్లికార్జున్, మహేష్,నాగన్న, తదితరులు పార్టీ లోచేరారు.

**వాకర్స్ తో శ్రీగణేష్ ముచ్చట, క్రీడాకారులతో ఆట**

కంటోన్మెంట్ నియోజకవర్గం బొల్లారంలోని SCB పబ్లిక్ గార్డెన్ లో శ్రీ గణేష్ మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు.వాకర్లను కలిసి నడిచిన ఆయన కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.







# ఈ నెల 3 నుంచి6 వరకు షోడశ 16వ వార్షిక బ్రహ్మోత్సవాలు

**సిద్ధమైన శ్రీ శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానం.**

**విశాలభారతి,కీసర :** ప్రతి ఏటా జరిగే శ్రీ శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మి నృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా జరగనున్నాయని ఆలయ చైర్మన్ మల్లరపు లక్ష్మి నారాయణ అన్నారు. ఈ సంవత్సరం కూడా శ్రీ శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మి నృసింహ స్వామి వారి షోడశ 16వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 3నుండి 6 వరకు నాలుగు రోజులు ఘనంగా జరుగుతాయని తెలిపారు. 3వ శుక్రవారం రోజున సాయంత్రం 5 గంటలకు ఆలయ ఫౌండర్ & చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ ఇంటి దగ్గర నుండి చీర్యాల గ్రామంలో స్వామి వారు ఊరేగింపుగా దేవాలయానికి చేరుకుంటారు. 4న శుక్రవారం రోజున స్వామి వారికి పంచామృత నవ కళాశాభిషేకం, విశ్వక్సేనపూజ,పుణ్యావచనం,రక్షాబంధనం,అఖండ జ్యోతి స్థాపన,అంకురార్పణ,అగ్ని ప్రతిష్ట,సుదర్శన నరసింహయాగం వివిధ పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.5న ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు శ్రీ యాదాద్రి ప్రధానార్చకులు నల్లం దిగులు నృసింహ చార్యులు ఆధ్వర్యంలో ఆలయ ఫౌండర్ & చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా శ్రీ శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మి నరసింహ స్వామి వారి తిరిగి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ఘనంగా జరుగుతుంది.6వ తేది సోమవారం రోజున మహాపూర్ణాహుతి,శతఘటాభిషేకం,అలంకరణ,పంచహారతులు చక్రస్నానంతో ఈ యొక్క బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.ఈ బ్రహ్మోత్సవాల్లో మూడు రోజులు శ్రీ శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మి నృసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోనిత్య అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ప్రతి సంవత్సరం కూడా స్వామి వారి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తారని తెలిపారు.ఈ సంవత్సరం బ్రహ్మోత్సవ సమయంలో వేసవి సెలవులు కూడా ఉండడంతో భక్తులు భారీ ఎత్తున వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.కావున ఆలయ ప్రాంగణంలో మంచినీటి సౌకర్యం,చలువ పందిర్లు, మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్టుగా తెలిపారు.



# ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన నాచారం పోలీసులు

**నాచారం,విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని బాబా నగర్ హెచ్ఎంటి కార్తికాయనగర్ కాలనీలో బుధవారం నాచారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రపాణి ఏసిపి నాచారం ఇన్స్పెక్టర్ నందీశ్వర్ కాలనీలోని ప్రజలతో కాసేపు మాట్లాడి వారికి ఓటు హక్కు ఎలా ఉపయోగించుకోవాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఉండాలని అన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో ఎస్ ఐ లు పి గంగాధర్, బి వెంకటయ్య, బి కుమార్, ఏ స్వామి,సిబ్బంది పాల్గొన్నారు.



# దేవుని పేరుతో బీజేపీ రాజకీయాలు

**రామన్నపేట, విశాలభారతి:** బీజేపీ శ్రీరాముని రఘు వంశానికి చెందిన పార్టీ అని శ్రీరాముని దేవుని పేరు చెప్పుకొని బీజేపీ మత రాజకీయాలు చేస్తోందని మనం పూర్వం నుండే భగవంతుణ్ణి నమ్మి ప్రార్థనలు చేస్తున్నామని భువనగిరి బారాస పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ విమర్శించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఐదు సంవత్సరాలు ఎంపీ పదవిలో ఉన్నడని మన ప్రాంతాన్ని ఏం అభివృధి చేశాడో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను చూపి ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి విమర్శించారు. పార్లమెంటు ఎన్నికలో భాగంగా బుధవారం సాయంత్రం రామన్నపేట పట్టణంలో జరిగిన జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా బారాసా అభ్యర్థి క్యామ మల్లేష్ కార్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, భువనగిరి జడ్పీ చైర్మన్ ఎలిమినేట్ సందీప్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భువనగిరి బిఆర్ అభ్యర్థి క్యామ మల్లేష్ కింది స్థాయి నుండి ఈ స్థాయికి ఎదిగారని ప్రజా సమస్యలు తెలుసని ప్రజల సమస్యల పరిష్కారం సంక్షేమం అభివృద్ధి కోసం టిఆర్ఎస్ను గెలిపించాలని కోరారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ క్రమంగా అమలు చేయలేదని రైతాంగంను పట్టించుకోవడంలేదని రైతుల తీవ్ర ఆవేదన చెందుతున్నారని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ,రైతు భరోసా,పెన్షన్ 4000 తదితర హామీలు అమలు చేయలేదని దుయ్యబట్టారు. రైతు భరోసా కింద ఎకరాకు 15 వేల రూపాయలు రైతులకు కౌలు రైతులకు ఇస్తామని వ్యవసాయ కూలీలకు 12000 ఇస్తామని పెన్షన్లు 4000 చెల్లిస్తామని మహిళలకు ప్రతినెల 2500 ఇస్తామని కళ్యాణ లక్ష్మి పథకం అమలుతో పాటు తులం బంగారం ఇస్తామని నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ధాన్యం క్వింటాలకు 500 బోనస్ గా చెల్లిస్తామని స్కూటీలను పంపిణీ చేస్తామని హామీలను ఇచ్చి వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలకు మభ్యపెట్టే మాటలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు చెరుకు సుధాకర్,ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, టౌన్ ప్రెసిడెంట్ పోత రాజు సాయి, మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం ,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.




# అహ్మద్ గూడ అర్జీ కే కాలనీలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన కీసర పోలీసులు

**విశాలభారతి,కీసర :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని అహ్మద్ గూడ ఆర్జికే కాలనీలో బుధవారం కీసర పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కీసర సి ఐ వెంకటయ్య కాలనీలోని ప్రజలతో కాసేపు మాట్లాడి వారికి ఓటు హక్కు ఎలా ఉపయోగించుకోవాలని ఆలాగే ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో పాల్గొని ఓటు వేయాలని సూచించారు.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఉండాలని అన్నారు.ఈ ఫ్లాగ్ మార్చ్ లో ఎస్ ఐ లు రాజశేఖర్,మధు,శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



# ఇంటింటి ప్రచారం చేసిన కీసర ఎంపిపి ఇందిరా లక్ష్మి నారాయణ

**విశాలభారతి,కీసర :** బుధవారం చీర్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారన్ని కీసర మండల ఎంపిపి మల్లారపు ఇందిరా లక్ష్మీ నారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయం సాధించడం ఖాయం అన్నారు. పోయిన పార్లమెంట్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎలా గెలిపించరో ఈసారి కూడా మల్కాజిగిరి పార్లమెంట్ ప్రజలు బరి మెజారిటీతో సునీత మహేందర్ రెడ్డిని గెలిపిస్తారని అన్నారు.గ్రామంలో డోర్ టు డోర్ ప్రచారం చేస్తుంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ళ కృష్ణ యాదవ్,గ్రామం శాఖ అధ్యక్షుడు మధు మాజీ వార్డు సభ్యుల మంజుల శ్రీ హరి,భక్కిని నర్సింగ్ రావు,బక్కిని కుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం బిఆర్ఎస్ శ్రేణుల ఇంటింట ప్రచారం

**నాచారం, విశాలభారతి:**మల్కాజి గిరి లోక్ సభ స్థానం నుంచి బీఆర్ ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా మల్లాపూర్ వార్డు పరిధిలోని భవాని నగర్ ఓల్డ్ మల్లాపూర్ లో బిఆర్ఎస్ పార్టీశ్రేణులు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అందజేశారు. మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్. పన్నాల దేవెందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో పార్టీడివిజన్ ప్రధాన కార్యదర్శి తండా వాసుదేవగౌడ్, పార్టీ మాజీ డివిజన్ అధ్యక్షుడు రాపోలు సతీష్ కుంతి కృష్ణ ,దయాకర్, మారుతీ రావు, పాండు, జయరాజు,ఉస్మాన్, రామాంజనేయులు, రాము, లక్ష్మణ్, శ్రీకాంత్, రాజేష్, సాయి,మహిళా కార్యకర్తలు కోటేశ్వరి తులసి దుర్గా మాధవి విజయ కాలనీవాసులు పాల్గొన్నారు.



# ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

**రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి**

**కూకట్ పల్లి,విశాలభారతి:** బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, ఎన్ఆర్ఎస్ఏ, సీబీసీఐడీ భగత్ సింగ్ నగర్ ఫేస్ 2 డైమండ్ ఎస్టేట్ మెడో లాండ్స్ లో బుధవారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మల్కాజ్గిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని బీఆర్ఎస్ పార్టీ పట్ల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని, అందుకనే ఇక్కడ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచారని, కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి ముఖ్యంగా కేపిహెచ్బి డివిజన్ నుంచి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత తమందని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, రాజేష్, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కట్టా నరసింగ రావు, హనుమంతరావు, నరసింహారావు, ఏ ఎస్ ఆర్ ఆంజనేయులు, ధనరాజ్, బాబురావు, బస్వ రాజు, శ్రీనివాసరావు, విద్యాసాగర్, అజయ్ కుమార్, రామచంద్రరావు, సత్యనారాయణ, బసవ పున్నయ్య, వెంకటేశ్వరరావు, మారుతి కుమార్, భరత్ మోహన్, నారాయణ, శివారెడ్డి, వెంకట్, వెంకటరమణ యాదవ్, గణేష్ నాయక్, త్రినాథ్, సాంబశివరావు, రాజా వెంకటరావు, శ్రీరామ్మూర్తి, తిరుపతి, రమాదేవి, లత, మల్లికాంబ, విజయ, హేమ, కృష్ణకుమారి, పద్మారెడ్డి, పద్మవతి, సుబ్బలక్ష్మి, కుమారి, సుకన్య, గంగ, సంగీత, బేగం, స్వరూప, జాన్ బీ, నగీన, సైరాబాను, వెంకటలక్ష్మి, అనురాధ, కాంతమ్మ, లక్ష్మి, మరియు నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కులను కాల రాస్తున్న కేంద్ర ప్రభుత్వం

- కార్మికుల ఉత్పత్తిని కార్పొరేట్లకు అప్పచెప్పుతున్న నరేంద్ర మోడీ
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** శ్రమజీవుల శ్రమతో ఉత్పత్తిని పోగు చేస్తుంటే ఆ ఉత్పత్తి సొమ్మును నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదాని,అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం దుర్మార్గమని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు విమర్శించారు.అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 138 మే డేను పురస్కరించుకొని ఇనార్బిట్ మాల్ ఎదురుగా ఏఐటియుసి ఆధ్వర్యంలో జరిగిన ఆటో కార్మికుల మేడే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ నాడు కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు కోడూ లోకి మార్చి కార్మికుల బ్రతుకులను పారిశ్రామిక యాజమాన్యాల కాళ్ల దగ్గర పెట్టడం బాధాకరమని ఆయన మండిపడ్డారు.మేడే స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా శ్రమ దోపిడి నుండి విముక్తి పొందిన అనేక దేశాలు ఉన్నాయని భారత దేశంలో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాల నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మే డే స్ఫూర్తితో భవిష్యత్తులో కార్మిక పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి రామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె చందు యాదవ్, డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వెంకటస్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు సుధాకర్, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు రాములు,ఆటో యూనియన్ నాయకులు కృష్ణ, మహేష్, వెంకటేష్,కురుమయ్య, రాములు,ఏం.చంద్రయ్య,బి. రాములు,బాలస్వామి, బాలరాజు,పర్వతాలు,దేవేందర్ యాదవ్,వెంకటేష్,తడితరులు పాల్గొన్నారు.



# కారు గుర్తుకే ఓటేద్దాం

- బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం
- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** చేవెళ్ల గడ్డపై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేస్తామని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ గ్రామంలో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు వారి కుటుంబ సభ్యులతో, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో బుధవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ కేసీఆర్ ని గుర్తు పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించాలని కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేసేది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు.ఆరు గ్యారెంటీలంటూ.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమల్లో విఫలమైందని, ఇంటింటికీ వెళ్లి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ శ్రేణులకు కార్పొరేటర్ శ్రీనివాస రావు సూచించారు.ఓట్లు అడిగేందుకు వచ్చే ఆపార్టీ నేతలను నిలదీయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నీటి సమస్య, కరెంటు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. సంక్షేమ పథకాల అమల్లో బీఆర్ఎస్ ది ఒక చరిత్ర అని, దానిని ఎవరూ చెరిపేయలేరన్నారు. కలిసి కట్టుగా పనిచేస్తే చేవెళ్ల ఎంపీ స్థానం బీఆర్ఎస్ దేనని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇచ్చిన ఘనత కేసీఆర్ సర్కారు దే అని కొనియాడారు. అన్నివర్గాల ప్రజలను అక్కున చేర్చుకొని గొప్పగొప్ప సంక్షేమ పథకాలు అమలు చేసిన పార్టీ బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

10

గురువారం,
02.05.2024
హైదరాబాద్

vishalabharathi Telugu Daily



## 'పుష్ప-2' ది రూల్ సన్సేషనల్ లిరికల్ వీడియో సాంగ్

అదిరిపోయే సంగీతం... మెస్మరైజ్ చేసే విజువల్స్... హైక్లాస్ మేకింగ్.. ఊరమాస్ స్టెప్స్... క్లాప్ కొట్టించే ఐకాన్‌స్టార్ స్వాగ్... వినగానే వావ్ అనిపించే లిరిక్స్.. ఇలా ఒకటేమిటి.. పుష్ప... పుష్ప...పుష్ప.. పుష్పరాజ్.. నువ్వు గడ్డం అట్టా సవరిస్తుంటే.. దేశం దద్దరిలే.. ఈ పాట వింటూంటే అందరికి గూజ్‌బంప్స్.. ఇక ఐకాన్‌స్టార్ అభిమానుల సంబరం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.. ఎస్... అందరూ ఎంతో ఎదురుచూస్తున్న పుష్ప-2 ది రూల్ లోని తొలి లిరికల్ వీడియో వస్తున్న అప్లాజ్ అది.. పుష్ప... పుష్ప...పుష్ప.. పుష్పరాజ్.. నువ్వు గడ్డం అట్టా సవరిస్తుంటే.. దేశం దద్దరిలే.. అనే లిరికల్ వీడియోను బుధవారం విడుదల చేశారు మేకర్స్... చంద్రబోస్ లిరిక్స్ అందించిన ఈ పాట హై మాసివ్‌గా పూర్తి కమర్షియల్‌గా సాంగ్‌గా వుంది. చిత్రంలో పుష్ప ది రూల్‌ను ఎలివేట్ చేసే విధంగా, పుష్ప క్యారెక్టరైజేషన్ మీద సాంగ్ వుంది. వినగానే అందరికి ఈ పాట ఎంతో నచ్చే విధంగా వుంది. విజయ్ పొల్లంకి, శ్రేష్టి వర్మ కొరియోగ్రఫీ అందించిన ఈ పాటను తెలుగుతో పాటు హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ భాషల్లో కూడా విడుదల చేశారు. తాజాగా వదిలిన ఈ పాటతో అటు ఐకాన్‌స్టార్ అభిమానులు, ఇటు పుష్ప ప్రేమికులు సంబరాల్లో వున్నారు. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గా విడుదల చేయనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే.



## టాప్ 4లో సమంత

టాలీవుడ్ ముద్దుగుమ్మ సమంత విడాకుల తర్వాత ఇండస్ట్రీలోనే కాదు అటూ సోషల్ మీడియాలోనూ దూసుకుపోతోంది. సమంతకు సౌత్ ఇండియా బ్యూటీస్‌లో అత్యధిక ఇన్ స్టాగ్రామ్ ఫాలోవర్స్ ఉన్నారు. అమ్మడికి ప్రస్తుతం 36.6 మిలియన్ల మందికి పైగా ఫాలోవర్స్ ఉన్నారు. రీసెంట్‌గా సోషల్ మీడియాలో ఐఎండీబీ నిర్వహించిన పోలింగ్‌లో అత్యంత ప్రజాధారణ ఉన్న ఇండియన్ హీరోయిన్స్ జాబితాలో సమంత టాప్ -4 దక్కించుకుంది. సోషల్ మీడియాలో ఎప్పడు తన ఫోటోలు షేర్ చేస్తూ ఫ్యాన్స్‌కు టచ్‌లో ఉంటుంది. అటూ సినిమాల్లోనూ బిజీ అయ్యింది. ఓ వైపు అనారోగ్య సమస్యలు వచ్చినా వాటిని తట్టుకొని నిలబడింది. గతేడాది ఖుషితో అందర్ని మెప్పించిన సమంత తన పుట్టిన రోజు సందర్భంగా " మా ఇంటి బంగారం" అంటూ మరో కొత్త సినిమాను అనౌన్స్ చేసింది. ఈ సినిమాతో నిర్మాతగా కూడా మారుతోంది.



## డైరెక్టర్ సుకుమార్ కుమార్తె సుకృతి వేణికి దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం

జీనియస్ డైరెక్టర్ సుకుమార్, శ్రీమతి తబితా సుకుమార్ దంపతుల కుమార్తె సుకృతి వేణి బండ్రెడ్డిని ఉత్తమబాల నటిగా దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం వరించింది. ఆమె ప్రధాన పాత్రలో నటించిన గాంధీ తాత చెట్టు చిత్రంలో ఉత్తమనటనకు గాను ఈ అవార్డును అందజేశారు. మంగళవారం ఢీల్లిలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. ప్రస్తుతం ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్‌లో గ్రేడ్ 8 అభ్యసిస్తున్న సుకృతి వేణి బండ్రెడ్డి నటించిన ఈ చిత్రం గతంలో కూడా పలు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి, సుకృతి నటనకు ప్రశంసల జల్లులతో పాటు ఈ చిత్రం పలు అవార్డులను గెలుచుకుంది.దుబాయ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, ఇండియన్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ తొలి సినిమా బాలనటిగా సుకృతి వేణి బండ్రెడ్డిని అవార్డులు వరించాయి. 11వ నోయిడా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ చిత్రంగా, న్యూఢిల్లి ఫిల్మ్ ఫెస్టివల్‌లో జ్యూరి బెస్ట్ ఫిలింగా, ఉత్త ప్రాంతీయ చిత్రంగా అవార్డులు అందుకోగా, జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ల్ తో పాటు 8వ ఇండియన్ వరల్డ్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ జ్యూరీ ఫిలింగా గాంధీ తాత చెట్టు అవార్డులు అందుకోవడం విశేషం. ఇవి కాకుండా పలు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్ నుండి ఈ చిత్రానికి ఆహ్వానాలు అందుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ ముఖ్య వుద్దేశంగా తెరకెక్కిన ఈ సందేశాత్మక చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌తో పాటు గోపీ టాకీస్ సంస్థలు ఈ చిత్రాన్ని నిర్మించాయి. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, శేష సింధు రావులు నిర్మాతలు. పద్మావతి మల్లాది దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రానికి తబితా సుకుమార్ సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే తెలియజేస్తారు.



## పడమటి కొండల్లో నుంచి హీరోయిన్ ఫస్ట్ లుక్

శ్రీదేవి క్రియేషన్స్ బ్యానర్ పై విన్విత ఎంటర్టైన్మెంట్స్ సమర్పణ ద్వారా జయకృష్ణ దురుగడ్డ నిర్మాతగా ఈ 'పడమటి కొండల్లో' చిత్ర నిర్మాణం జరిగింది. ఈ సినిమాకి దర్శకత్వం వహించిన నరేష్ పెంట, సంగీతాన్ని కూడా అందించారు. ఈ సినిమాకి సంబంధించిన హీరో ఫస్ట్ లుక్ పోస్టర్ని ఇటీవలే సాయిధరమ్ తేజ్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఇప్పడు ఈ సినిమాకు సంబంధించిన హీరోయిన్ యశస్వి శ్రీనివాస్ ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. యశస్వి శ్రీనివాస్ ఈ సినిమాలో మైన పాత్రలో కనిపించబోతున్నారు. ఎర్ర రంగు చీరలో జుట్టు విరబోసుకుని చేతిలో కత్తి పట్టుకున్న కాళీమాత లాగా ఉన్న శ్రావ్య రెడ్డి ఫస్ట్ లుక్ సినిమా పైన అంచనాలను పెంచేస్తోంది. "పడమటి కొండల్లో" సినిమాతో సరి కొత్త ఎక్స్పీరియన్స్ ని ప్రేక్షకులు పొందుతారని, ఈ చిత్రానికి ఒక మార్క్ ఉంటుంది అని, భవిష్యత్తులో మరిన్ని అప్డేట్స్ తో ప్రేక్షకుల ముందుకు వస్తామని చిత్ర యూనిట్ వెల్లడించింది.



## ఆఫ్టర్ కల్కి అమ్మడు బిజీ అవ్వడం ఫిక్స్..!

బాలీవుడ్ లో ఎంతమంది హీరోయిన్స్ ఉన్నా కొత్తగా ఎంతమంది హీరోయిన్స్ వచ్చినా అక్కడ స్టార్ హీరోయిన్ అందాల భామ దీపికా పదుకొనెకు ఉన్న క్రేజ్ మాత్రం ఏమాత్రం తగ్గదు. ప్రియాంక చోప్రా కి ఈక్వల్ రేంజ్ ఇమేజ్ తెచ్చుకున్న దీపికా ఆమె వెళ్లినట్టుగా బాలీవుడ్ ను వదిలి వెళ్లలేదు. అందుకే దీపికాకు ఇప్పటికీ బాలీవుడ్ లో టాప్ ప్లేస్ కొనసాగుతుంది. స్టార్ సినిమాలతో పాటు దీపిక చేసే ప్రయోగాలు కూడా ఆమె ఫాం కొనసాగించేలా చేస్తున్నాయి. అయితే ఇన్నేళ్ల కెరీర్ లో దీపికా తొలిసారి తెలుగు సినిమాకు సైన్ చేసింది. నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో వస్తున్న కల్కి 2898 ఏడి సినిమాలో దీపిక ఫిమేల్ లీడ్ గా చేస్తుంది. దీపిక ని తీసుకోవడంతో కల్కి రేంజ్ మరింత పెరిగింది. సినిమాలో దీపిక పాత్ర ఏంటి అన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ కొనసాగుతుంది. అయితే అంతకుముందు తెలుగు ఆఫర్ వస్తే చాలా తేలికగా తీసుకున్న దీపికా ప్రస్తుతం టాలీవుడ్ సినిమాలు నేషనల్ వైడ్ గా చేస్తున్న హడావిడి చూసి కల్కికి సైన్ చేసింది. అదీగాక ఈ సినిమాను 500 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కించడం తో హాలీవుడ్ రేంజ్ సినిమా అని ఊహించి ఓకే చెప్పింది. దీపిక పదుకొనె కెరీర్ లో మొదటి తెలుగు సినిమాగా కల్కి వస్తుంది. అయితే ఈ సినిమా హిట్ పడితే మాత్రం దీపికకు తెలుగులో వరుస అవకాశాలు వచ్చే ఛాన్స్ ఉంది. అమ్మడు కూడా తను అడిగినంత రెమ్యునరేషన్ ఇస్తే టాలీవుడ్ లో చేసేందుకు రెడీ అనేస్తుంది. కల్కి సూపర్ హిట్ పడితే దీపికా వరుస తెలుగు సినిమాలు చేసే అవకాశం ఉంటుంది. బాలీవుడ్ సినిమాలే చేసినా తెలుగు ఆడియన్స్ లో కూడా దీపిక ఫ్యాన్స్ ఉన్నారు. కల్కి తో ఆమెను తెలుగు తెర మీద చూసి సర్ ప్రైజ్ అవుతారు. ఆ తర్వాత ఇక్కడ హీరోయిన్ గా కొనసాగితే మాత్రం దీపికాకు టాలీవుడ్ టాప్ చెయిర్ కట్టబెట్టేస్తారని చెప్పొచ్చు. దీపిక ఈ ఇయర్ హృతిక్ రోషన్ ఫైటర్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాలీవుడ్ లో కూడా కాంపిటీషన్ పెరిగిపోవడంతో తనకు వచ్చే టాలీవుడ్ ఆఫర్లకు నో చెప్పే ఛాన్స్ లేదు. సో దీపిక రాబోయే కాలంలో తెలుగులో మరిన్ని సినిమాలు చేయాలని ఆమె ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.



## 5న హాట్ స్టార్ లో 'మంజుమ్మల్ బాయ్స్'

ఈ ఏడాది ఇండియన్ బాక్సాఫీస్ సెన్సేషన్ గా చెప్పుకునే సినిమా 'మంజుమ్మల్ బాయ్స్'. ఈ సినిమాను సర్వైవల్ థ్రిల్లర్ గా దర్శకుడు చిదంబరం ఎస్ పొదువల్ రూపొందించారు. పరవ ఫిలింస్ బ్యానర్‌పై బాబు షాహిర్, సౌబిన్ షాహిర్, షాన్ ఆంటోని నిర్మించారు. సౌబిన్ షాహిర్, గణపతి, ఖలీద్ రెహమాన్, శ్రీనాథ్ భాసి ప్రధాన పాత్రలు పోషించారు. వరల్డ్ వైడ్ 200 కోట్ల రూపాయల వసూళ్లు సాధించిందీ సినిమా. తెలుగులో మైత్రీ మూవీ మేకర్స్ రిలీజ్ చేయగా....ఇక్కడా మంచి వసూళ్లు దక్కించుకుంది. తాజాగా 'మంజుమ్మల్ బాయ్స్' సినిమా డిజిటల్ ప్రీమియర్ డేట్ కన్ఫర్మ్ చేసుకుంది. ఈ సినిమాను మే 5వ తేదీ నుంచి డిస్నీ ఫ్లస్ హాట్ స్టార్ స్ట్రీమింగ్ కు తీసుకొస్తోంది. హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో 'మంజుమ్మల్ బాయ్స్' అందు బాటులో ఉండనుంది. 2006లో కొడైకెనాల్‌లోని గుణకేవ్‌లో చిక్కుకున్న తమ స్నేహితుడిని రక్షించిన ఎర్నాకులం మంజుమ్మెల్ యువకుల సాహసం ఆధారంగా సినిమా రూపొంది ప్రేక్షకులను ఆకట్టుకుంది. 'మంజుమ్మల్ బాయ్స్' డిస్నీ ఫ్లస్ హాట్ స్టార్ లోనూ సంచలనం సృష్టించబోతోంది.

## మా ఊరి పొలిమేర2కి ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కేఅవార్డు




శ్రీకృష్ణ క్రియేషన్స్ బేనర్ పై గౌరు గణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మాతగా డా.అనిల్ విశ్వనాథ్ దర్శకత్వంలో రూపొందిన మా ఊరి పొలిమేర2 చిత్రం గత ఏడాది నవంబర్ 3న విడుదలై సక్సెస్ టాక్ తెచ్చుకుంది. సత్యం రాజేష్, డా. కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకేందు మౌళి, అక్షత, బాలాదిత్య, సాహితి దాసరి, రవి వర్మ, చిత్రం శ్రీను ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం ఘన విజయం అందుకోవడంతోపాటు మంచి కలెక్షన్లు కూడా రాబట్టుకుంది. తాజాగా ఈ చిత్రానికి మరో అరుదైన ఘనత దక్కింది. ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రెస్టేజియస్ గా భావించే 'దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్' లో ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. మంగళవారం న్యూ ఢిల్లీలో జరిగిన 14వ దాదా సాహెబ్ ఫాల్కె ఫిల్మ్ ఫెస్టివల్ లో చిత్ర హీరోయిన్ డాక్టర్ కామాక్షి భాస్కర్లకు బెస్ట్ యాక్ట్రెస్ జ్యూరీ అవార్డు దక్కింది. ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు తో పాటు ఎక్సలెన్స్ సర్టిఫికెట్ ను చిత్ర దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్, నిర్మాత గౌరీ కృష్ణ అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్మాత గౌరీ కృష్ణ మాట్లాడుతూ.."అవార్డు రావడం చాలా ఆనందంగా ఉంది. సినిమా కోసం మేం పడ్డ కష్టానికి ప్రతిఫలం దక్కింది. మా బ్యానర్ లో మరిన్ని మంచి చిత్రాలు చేయడానికి కృషి చేస్తాం" అని అన్నారు. ఈ చిత్రానికి ఇంత మంచి గుర్తింపు రావడం చాలా సంతోషాన్నిస్తుందని దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్ అన్నారు. చేతబడి ,మర్డర్ మిస్టరీల చుట్టూ తిరిగే ఈ మూవీకి ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ లభించింది. ప్రస్తుతం ఓటీటీలోను ఈ చిత్రానికి మంచి స్పందన లభిస్తోంది. ఈ సినిమాకి మూడో భాగం కూడా త్వరలోనే తెరకెక్కనుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.